వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 10 అక్టోబర్ 2023 | 16 పేజీలు


## మినీ టెక్స్‌టైల్ పార్కుకు భూమిపూజ చేసిన మంత్రి



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**కొడకండ్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో రూ.64కోట్ల నిధులతో ఏర్పాటు కానున్న మినీ టెక్స్‌టైల్‌పార్కుకు సోమవారం రాష్ట్రష పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ పాల్గొని భూమిపూజ..

2లో..

## కేసీఆర్‌తోనే తెలంగాణ....

# అభివృద్ధి



గులాబి మయమైన తొర్రూరు పట్టణం

- అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లు
- కేసీఆర్ మూడోసారి ముఖ్య మంత్రి ఐనట్లే
- దయాకర్‌రావును లక్ష మెజార్టితో గెలిపించాలి
- ప్రగతి పథంలో పాలకుర్తి

2లో...

రాష్ట్ర ఐటీ పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

**తొర్రూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమమే అజెండగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మనస్సుతో ఆలోచించి ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, దయాకర్‌రావును లక్ష మెజార్టితో గెలిపించాలని ఐటిశాఖ మంత్రి కేటి రామరావు కోరారు. సోమవారం స్థానిక పిఎస్ఆర్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ ఎన్నికల సమయం రాగానే మేమున్నామంటు ప్రజలోకి వచ్చే పార్టీలను, నాయకులను నమ్మితే రాష్ట్రం అంధకారమేనన్నారు. గత తొమ్మిది న్నరేళ్లలోను సందర్భం వచ్చినప్పుడల్లా ప్రధాని మోడీ తెలంగాణపై విషం చిమ్ముతునే ఉన్నారని మండిపడ్డారు. 24 గంటల కరెంటు రావట్లేదంటున్న విపక్షాలు పాలకుర్తికి వచ్చి విద్యుత్ తీగలు పట్టుకుంటే కరెంటు వస్తుందో రావట్లేదో తెలుస్తుందని ఆక్షేపించారు. దేశంలో రెండున్నర శాతం జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి 30 శాతం ఆవార్డులు వచ్చాయని ఇదంత సీఎం కేసీఆర్ పర్యవేక్షణలో, మంత్రి ఎర్రబెల్లి కృషితో సాధించారని తెలిపారు. ఒకప్పుడు ఒక గంగదేవిపల్లి మాత్రమే ఆదర్శ గ్రామంగా..

- ఇతర రాష్ట్రాల కన్నా మెరుగ్గా సమీకృత భవనాలు
- ఐటీ ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధిలో అగ్ర స్థానం
- పరిశ్రమల వృద్ధి, పర్యావరణ సంరక్షణలో దేశానికి ఆదర్శం



## సమగ్ర, సమీకృత, సమీలిత, సమతుల్య అభివృద్ధి

# సాధించాం

- సమీకృత జిల్లా కలెక్టరేట్, జిల్లా పోలీస్ భవనాలను ప్రారంభించిన మంత్రి కేటిఆర్



మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

2వ పేజీలో...

**భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త**

గత తొమ్మిదిన్నర ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం సమగ్ర, సమీకృత, సమీలిత, సమతుల్య అభివృద్ధి సాధించిందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 59 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల సముదాయ భవనంను, జిల్లా పోలీస్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, స్థానిక ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి ప్రారంభించారు. సమీకృత జిల్లా అధికారుల సముదాయ భవనంను రిబ్బన్ కట్ చేసి కేటిఆర్ ప్రారంభించిన అనంతరం కలెక్టర్ చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌ను చాంబర్‌లో కుర్చిలో కూర్చోబెట్టి సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ జీవిత కాలం మొత్తం తెలంగాణ గురించి తపించిన మహానీయుడు ఆచార్య జయశంకర్..

## మోగిన ఎన్నికల... నగరా

2లో..



ఎలక్షన్ కోడ్ నేటి నుండే అమలు

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలైంది. సోమవారం ఎన్నికల కమీషన్ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈమేరకు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ శశాంక జిల్లా...

## అధికారుల రూటే సెపరేటు

- వరంగల్ డీపిఆర్వోలో ఇల్లీగల్ దందా
- హన్మకొండలో అక్రమ బిల్లుల జోరు
- అధికారుల తీరుపై విమర్శల వెల్లువ, కొనసాగుతున్న పిర్యాదుల జోరు



**వరంగల్, ప్రభాతవార్త**

సమాచారాన్ని పారదర్శకంగా చేరవేస్తూ ప్రజోపాయంగా కార్యక్రమాలను ప్రజలకందించే బృహత్తర భాద్యతను కలిగి ఉన్న భాద్యత కలిగిన అధికారులే నీతి మాలిన చర్యలకు దిగుతున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా నెలవాల్సిన ఆ ఉన్నత ఉద్యోగులు పలికిమాలిన పనులతో ప్రభుత్వ శాఖల పరువును బజారున పడేస్తున్నారు. సమాచార పౌరసంబందాల శాఖ పేరకే కాని వారి చర్యలు, పని తీరు అంతా గోప్యం, అనైతికం భాద్యత కలిగిన హోదాలో సమర్ధవంతంగా విదులను నిర్వర్థిస్తూ పలువురికి..

2 లో..

# సమగ్ర, సమీకృత, సమీలిత, సమతుల్య అభివృద్ధి సాధించాం

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*

**మొదటి పేజీ తరువాయి :** జయశంకర్ తెలంగాణ కోసం తన జీవితం వెచ్చించారని, ఆయన చేసిన సేవలు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విశ్వవిద్యాలయంకు జయశంకర్ పేరు పెట్టామన్నారు. మన రాష్ట్రంలో ఇతర ప్రాంతాల ప్రజలు పర్యటించిన సమయంలో మన జిల్లా కలెక్టరేట్‌ను పరిశీలించి ఆశ్చర్యపోతున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఉన్న సచివాలయాలు, డీజీపీ కార్యాలయాల కన్నా మెరుగ్గా మన జిల్లా





సమీకృత కలెక్టరేట్ భవనాలను, ఎస్పీ కార్యాలయాలను నిర్మించుకున్నామన్నారు. ప్రజలకు , ఉద్యోగులకు సౌకర్యవంతంగా అవసరమైన అన్ని రకాల వసతులతో కలెక్టరేట్ భవనం ఉందన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి గురించి చెప్పాలంటే దేశంలోనే రాష్ట్రాలు ఒక రంగంలో అభివృద్ధి సాధిస్తే, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో సమతుల్య అభివృద్ధి సాధించిందని, భౌగోళికంగా 11వ స్థానంలో, 12వ స్థానంలో ఉన్న తెలంగాణ దేశ ఆర్థిక వ్యవస్థకు వాటా చెల్లించటంలో నాలుగవ స్థానంలో ఉందన్నారు. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే సమయంలో తలసరి ఆదాయంలో తెలంగాణ మొదటి పది స్థానంలో కూడా లేదని, ప్రస్తుతం మొదటి స్థానంలో నిలిచిందని వెల్లడించారు. ఐటీ ఎగుమతుల వృద్ధిరేటులో, వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధి రేటులో తెలంగాణ అగ్రగామిగా ఎదిగిందని, నాడు 68 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్న ధాన్యం ఉత్పత్తి నేడు 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి పెరిగిందని, 2.5 శాతం జనాబా ఉన్న తెలంగాణ రాష్ట్రం జాతీయ పంచాయతి అవార్డులలో 30 శాతంకు పైగా అవార్డులను గెలుస్తుందని, అదే సమయంలో పట్టణాలు సైతం గణనీయంగా అభివృద్ధి సాధించాయని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో నూతన కలెక్టరేట్ భవనంను ప్రారంభించుకోవటం సంతోషకరంగా ఉందన్నారు. గతంలో జిల్లా హెడ్ క్వార్టర్‌కు చేరుకోవాలంటే నాలుగు నుండి ఐదు గంటల సమయం పట్టేదని, అవసరాల కోసం వరంగల్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. నేడు ఎక్కడినుంచైనా 45 నిమిషాల నుండి గంట వ్యవధిలో చేరుకోవచ్చని, వైద్య కళాశాల ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య చికిత్సలు అందించటం జరుగుతుందన్నారు. సమీకృత కలెక్టరేట్



నిర్మాణం వలన ఒకే చోట 35 శాఖలకు పైగా అధికారులు పనిచేస్తారని పారదర్శకత పెరుగుతుందని, మరింత సేవలు పెరుగుతాయని అన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ 400 గదుల ఇండ్లు, సర్వాయి పాపన్న విగ్రహాంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంఎల్సీ సిరికొండ మధుసూదనాచారి, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, గండ్ర జ్యోతి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 37 ఎకరాల



స్థలంలో రూ. 25 కోట్ల 90 లక్షలతో నిర్మించిన అధునాతన జిల్లా పోలీస్ కార్యాలయంను డీజీపీ అంజన్‌కుమార్‌తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ సీపీ ఏవి రంగనాథ్, భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎస్పీలు పుల్ల కరుణాకర్, గౌస్ అలం, జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

*తొర్రూరు,అక్టోబర్ 09,ప్రభాతవార్త*

**మొదటి పేజీ తరువాయి :** ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని గ్రామాలన్ని ఆదర్శ గ్రామాలుగా మారయని అన్నారు.ఒకప్పుడు కరెంట్ వస్తే వార్త అయ్యేదని ఇవ్వాల తెలంగాణలో కరెంట్ పోతే వార్త అని అన్నారు.రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్‌ను సంవత్సరానికి రూ.12వేల కోట్లు ఖర్చుపెట్టి రైతులకు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.ఇంటింటికి నీళ్ళు ఇస్తా ఇవ్వకపోతే ఓట్లు అడుగను అనే దమ్ము ఎవరికి ఉంది? ఒక కేసీఆర్‌కు తప్ప నేడు రూ.40వేల కోట్లు ఖర్చుపెట్టి ఇంటింటికి నీళ్ళు ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు.75 సంవత్సరాలల్లో కాంగ్రెస్ నాయకులు ఎందుకు చేయ్యలేదని విమర్శించారు.మేము ఇది ఇస్తాం అది ఇస్తాం అని పాలకుర్తిలో దాలర్లతో వస్తున్నారని నిత్యం ప్రజల్లో ఉంటూ ఏ కష్టం వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు దయాకర్‌రావు కావాలా?చుట్టపు చూపుగా వచ్చే అమెరికా వాళ్ళు కావాలా?తెల్చుకోండి అని అన్నారు.13 లక్షల ఆడపిల్లలకు కళ్యాణి లక్ష్మీ 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇస్తున్న కేసీఆర్.గత ముఖ్య మంత్రులు, ప్రధాన మంత్రులు రైతుబంధు, కళ్యాణి లక్ష్మి ఇచ్చేది తెలియద అని విమర్శించారు.ఆరున్నర లక్షల మందికి 85వందల కోట్లు ఖర్చుపెట్టి ఉన్నత విద్యా ర్థులుగా తీర్చిదిద్దుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచన చేసుకోవాలని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రులు జిల్లాకో



మెడికల్ కళాశాలలు మంజూరు చేసి వైద్యానికి లోటు కాకుండా చూసుకుంటున్నామన్నారు.60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ఒక అవకాశం ఇవ్వండి అంటున్న కాంగ్రెస్‌కు ఓటు వేస్తామా రైతుబంధు దయాకర్‌కు ఓటు వేస్తామా అని తెల్సుకోవాలని అన్నారు.ఇప్పడి వరకు ఇచ్చింది కేసీఆర్ రేపు వచ్చేది,ఇచ్చేది కేసీఆర్ మాత్రమేనని ఇది రాష్ట్ర తలరాతను మార్చే ఎన్నిక అని ముఖ్య మంత్రి కేసీఆర్ అయ్యే ఎన్నిక అని మనస్సుతో ఆలోచించి ప్రజలు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని జాతీయ స్థాయికి ఎదిగి ఢిల్లిని శాసించే స్థాయికి ఎదగాలని కోరారు.

**మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ....**

పాలకుర్తి నియోజక వర్గాన్ని వేల కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మున్సిపాలిటి కేంద్రంలో రూ.1వంద కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని 100 పడకల ఆసుపత్రికి,రూ. 26 కోట్లతో మంచినీరు అందించేందుకు పెద్ద ట్యాంక్ నిర్మాణం మున్సిపాలిటీలో వాడ వాడకు సీసీరోడ్లు,డ్రైనేజీ కాలువలు వంటి అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తానని అన్నారు.ఇప్పటిక 6 సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపిగా గెలిచిన ఇప్పుడు 7వ సారి మీ అందరి అభిమానంతో మళ్ళీ పోటి చేసి గెలుస్తానని అన్నారు.సీఎం కేసీఆర్,కేటీఆర్ దయవల్ల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశానని అన్నారు.కాంగ్రెస్ నాయకులు చెప్పె మాయ మాటలను నమ్మవద్దని ఎన్నికలు అయిపోయాక కనపడని నాయకులు కావాలా?నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను కావాలా? మీరే తెల్చుకోవాలని అన్నారు.పాలకుర్తి ఉద్యమ గడ్డ అని ఉద్యమ కారులకు మంచి అవకాశం ఇవ్వాలని కేటీఆర్‌ను కోరారు.నియోజక వర్గంలో కోతులు లేకుండా చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు.ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి, దళితబంధు, బిసిబంధు వచ్చే విధంగా కృ చేస్తానని తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ రోజాప్రభుదాస్,శ్రావణ్,పెరటి యాకూబ్ రెడ్డి,బిజెపి పార్టీకి చెందిన హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చెరారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎంపిలు ఒద్దిరాజు రవిచంద్ర,పసునూరి దయాకర్, మాలోతు కవిత,ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి,శంకర్ నాయక్, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి,జడ్పి చైర్మన్లు గండ్ర జ్యోతి,బిందు,సుదీర్ కుమార్,స్థానిక జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్,ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య,కాకిరాల హరిప్రసాద్,రామసహాయం కిషోర్ రెడ్డి,పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,కౌన్సిలర్లు,సర్పంచ్‌లు,ఎంపిటిసీలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన ఎన్నికల నగారా

*మహబూబాబాద్, అక్టోబర్09, ప్రభాతవార్త*

**మొదటి పేజీ తరువాయి :** జిల్లా ఎస్పీతో కలిసి షెడ్యూల్‌ను ప్రకటి ంచారు. జిల్లాలో రెండు నియోజక వర్గాలు ఉండగా డోర్నకల 'ఎస్టి'లో 256 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ మొత్తం 214154ఓటర్లు ఉండగా పురుషులు 105886మంది, స్త్రీలు 108242ఓటర్లుగా నమోదై ఉన్నారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం(ఎస్టి)లో 245765ఓటర్లు ఉండగా పురుషులు 121441 ఉండగా స్త్రీలు 124289మంది ఓటర్లుగా నమోదై ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 459919మంది ఓటర్లు ఉన్నట్లు పెర్కొన్నారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని అదే నెల 10వ తేదీలోగా అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసుకోవాలన్నారు. 13వ తేదీన అభ్యర్థుల స్క్రూట్నీ చేయడం జరుగుతుందని, 15వ తేదీన నామినేషన్‌ల ఉపసంహరణకు చివరితేదీ అని తెలిపారు. 30వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగు తుందని, డిసెంబర్ 3న ఎన్నికల లెక్కింపు, ఫలితాలు వెల్లడించ నున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైన పెద్దమొత్తంలో డబ్బును తీసుకెళ్లకూడదని అలా తీసుకెళ్లాల్సి వస్తే వాటికి సరైన పత్రాలు ఉండాలన్నారు. మద్యం, బహుమతులు తదితర వస్తువులు ఎవరైనా పత్రాలు లేకుండా రవాణా చేస్తే వాటిని సీజ్‌చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేటి నుండి జిల్లాలో పార్టీలకు సంబందించిన ఎలాంటి వ్రాతలైనా, కటౌట్‌లైనా కట్టకూడదని ఇంతకు ముందు కట్టిన వాటిని తొలగించడం జరిగిందన్నారు. నేడు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వ హించడం జరుగుతుందన్నారు.

## అధికారుల రూటే సపరేటు

*వరంగల్, ప్రభాతవార్త*

**మొదటి పేజీ తరువాయి :** స్ఫూర్తిదాయకంగా ఉండాలిఅధికారులు కాస్త ప్రలోభాలకు,ప్రభావాలకు గురవుతూ సాటి ఉద్యోగుల ముందట విమర్శల పాలవుతున్నారు.తోడుగా ఉండాల్సిన సిబ్బంది కాస్త వీరి చర్యలతో మింగలేక కక్కలేక అబాసుపాలు అవుతున్నారు.వరంగల్ డిపిఆర్వోలో మొదలైన దందా కాస్త హన్మకొండకు పాకి అసిస్టెంట్ కార్యాలయాన్ని సైతం చిక్కుల్లో నెట్టింది.కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు కాస్త అందివచ్చిన కాడికి నాలుగు రాళ్లు వెనకేసుకుంటూ తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారు.సమాచార పౌర సంబంధాల శాఖలో లోసుగులపై వార్త నిఘా విభాగం దృష్టి పెట్టి కారుమబ్బుల్లో దాగి ఉన్న కటికచీకట్లను వెలికి తీసే ప్రయత్నంలో అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.వివరాలకు వెళ్తే వరంగల్ డిపిఆర్వో కార్యాలయంలో ఉన్నత ఉద్యోగంలో ఉన్న ఓ అధికారిని ప్రవర్తన సహ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులను సైతం ప్రలోభ పెడుతుంది.ఈ కార్యాలయంలో ఆ మహిళా అధికారిని దిగువ స్థాయి ఉద్యోగితో చట్టాపట్టాలు వేసుకొని తిరగడం విస్మయపరుస్తుంది కార్యాలయంలోనూ 'పరిధి' దాటి ప్రవర్తించిన సందర్భాలు ఆలస్యంగా తెలుస్తుంది.ఆ ఇద్దరి నడుమ పెనవేసుకున్న అనైతిక బంధం వారి కుటుంబంలోనూ కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.ఆయన మా ఆయేనే అన్నచందంగా సదరు ఉద్యోగి వ్యవహరిస్తున్నట్లు చెవులు కొరుక్కుంటున్నారు.తమ పవిత్ర బంధానికి తూటు పొడిచే రీతిలో వ్యవహరిస్తున్న సదరు ఉద్యోగి భాగోతంపై ఇంటావిడ కాస్త డిపిఆర్వో కార్యాలయం చేరుకొని పిర్యాదు చేయడం చర్చనీయాశం అయిపోయింది.పిర్యాదు దర్మిలా ఆ ఇద్దరు తేలుకుట్టిన దొంగల్లానే ఈ వ్యవహారం తమది కాదన్నట్టుగా ముందుకు సాగుతున్నట్టు సంబందిత వర్గాల ద్వారా తెలుస్తుంది. ఇదిలా ఉంటే హన్మకొండ డిపిఆర్వో కార్యాలయంలో ఆక్రమ దందా మరింత జోరుగా సాగుతుంది.ఒకే పనికి రెండు సార్లు వేతనాలు మంజూరు చేస్తూ ఇక్కడి ఉన్నతాధికారి తన ఘనతను చాటుకుంటున్నారు.హన్మకొండ డిపిఆర్వో భాద్యతలు నిర్వహిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభుత్వ నిదులను దారి మళ్లిస్తూ జేబులు నింపుకునే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం.ఈ కార్యాలయంలో విదులు నిర్వర్తిస్తున్న ఫోటోగ్రాఫర్‌కు వేతనం,చార్జీల పేరిట భారీగా నిధులు మంజూరు చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాలయం నుంచి నెలనెల రూపాయలు 15 వేల చొప్పున చెల్లిస్తుండగా మరోసారి సదరు ఉద్యోగి పేరిట సమాచార పౌర సంబందాల శాఖ నుంచి మరోమారు వేతన బిల్లులు, చార్జీల పేరిట మంజూరు పేటిర దుర్వినియోగం చేస్తున్నట్టు సమాచారం. సదరు ఫోటోగ్రాఫర్‌కు బిల్లులు ఇచ్చినట్లు రికార్డులు నిర్వహించినప్పటికీ సదరు ఫోటోగ్రాఫర్‌కు ఒకే సారి చార్జీలు ఇచ్చి రెండవ సారి బిల్లులను సదరు డిపిఆర్వోనే నొక్కేసినట్లు.2022 ఆర్థిక సంవత్సరం ఫోటోగ్రాఫర్ చార్జీలు వివిపిల సందర్శనల పేరిట 15 లక్షల రూపాయల దాక ఖర్చు చేసినట్లు సమాచారం. సమాచార పౌర సంబందాల శాఖ నుంచి కార్యక్రమాల నిర్వహణకు బడ్జెట్ కెటాయించడం లేందటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ హన్మకొండ కలెక్టర్ ఆదేశాల మేరకు సంబందిత విభాగం నుంచి బిల్లు పొందుతూ జిల్లా పాలనాధికారినే బురిడి కొట్టించినట్టు బిల్లుల చిట్టా విప్పితే తెలుస్తుంది.వేల రూపాయలు వెచ్చించి లక్షల రూపాయల బిల్లులు మంజూరు చేసుకొని వివిధ పద్దుల పేరిట చెల్లింపులు జరిపినట్లు రికార్డులు సృష్టించుకున్నట్లు తెలుస్తుంది.డిపిఆర్వో కార్యాలయంలో అవినీతి చిట్టా బయటపడుతుందనే పర్సన్‌లో కొందరు కింది స్థాయి ఉద్యోగులను సదరు అధికారి వేదిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.ఈ విషయమై కార్యాలయంలో కొందరు ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## దేశంలో సుస్థిర పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అభిషేక్ రెడ్డి



జైనథ్, ప్రభాతవార్త:
భారతదేశంలో సుస్థిరపాలన కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లూరి అభిషేక్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన జైనథ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో పొందుపర్చిన ఆరు గ్యారెంటీ హామీలపై నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జైనథ్ గ్రామ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ షాబీర్, ఓబీసీ సెల్ జైనథ్ మండల అధ్యక్షుడు పిడుగు స్వామి యాదవ్, నాయకులు అల్లూరి అశోక్‌రెడ్డి, కావటి లస్మన్న యాదవ్; సింగిడి రాంరెడ్డి, దార్క లింగన్న, రేంజర్ల రాజన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు విద్య ఆవశ్యకతతో పాటు ఐటీ పరిశ్రమలను సైతం ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోతుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఆర్ట్స్ అండ్ కామర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్య విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. 30 కంప్యూటర్ల యూనిట్‌తో పాటు జిమ్ ఏర్పాటు గదిని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత,పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
ఆదిలాబాద్ అమీత్‌షా పర్యటన సందర్భంగా ఆదిలాబాద్ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి సీసీఐ పునర్ ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ డిమాండ్ చేశారు. సోమవారం అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని వినాయక చౌక్ నుంచి తెలంగాణ తల్లి చౌక్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ అశోక్ స్వామి, వేణుగంటి ప్రకాష్ , అఖిల్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సేవతోనే గుర్తింపు

### జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్

తిర్యాని,ప్రభాతవార్త;
ఉద్యోగులకు సేవతోనే మంచి గుర్తింపు లభిస్తుందని కుమరంభీం జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ పేర్కొన్నారు.ఉద్యోగులకు బదిలీలు సహజం అని అయితే ఎవరు ఎక్కడ ఎంత కాలం పనిచేశామన్నది ప్రధానం కాదని తాము పనిచేసే చోట తమ సహోద్యోగుల,ప్రజల,అధికారుల అభిమానం ఎంతవరకు చూరగొన్నామన్నదే మన సేవలకు కొలమానం అన్నారు. తిర్యాని జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి సెద్మకి రాము బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం స్థానిక జెడ్పి పాఠశాల ఆవరణలో స్థానిక సంస్థల పాఠశాలల ఉపాధ్యాయులు సెద్మకి రాముకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల మండలం అయిన తిర్యాని మండలంలో ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ మంచి సేవలను అందించారన్నారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా అలాగే మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారిగా పనిచేసిన సెద్మకి రాము మండలంలో విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివన్నారు.విద్యాశాఖ చేపట్టే కార్యక్రమాలు తాము విజయవంతంగా నిర్వహించడానికి ఎంతగానో ప్రోత్సహించారన్నారు.అనంతరం బదిలీపై వెళ్తున్న రాము మాట్లాడుతూ తిర్యాని మండలంలో తాను చేసిన సేవలు తనకు ఎంతగానో సంతృప్తిని ఇచ్చిందని దీనికి ప్రతి ఒక్కరి సహకారం ఉందన్నారు.జెడ్పి కాంప్లెక్స్ పరిధిలోని అందరి ఉపాధ్యాయుల సహకారంతోనే తాము విద్యాకార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి,సెక్టోరియల్ అధికారులు ఎం భరత్ కుమార్,శ్రీనివాస్,జెడ్పి పాఠశాల,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అంజయ్య,ఎం శేఖు,ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

## బీసి బంధు చెక్కుల పంపిణీ

సిర్పూర్ (టి), ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని రైతు వేదికలో బీసి యువతీ యువకులకు సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన బీసి బంధు పథకం ద్వారా 35 మందికి సోమవారం రోజున సిర్పూర్ (టి) మండలంలోని బీసి యువతీ యువకులకు ఎంపీపీ సురవ్ష ఉమాజీ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన సీఎం కేసిఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందజేశారు. కావున సీఎం కేసిఆర్‌కు లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాకు ఎళ్లవేళలా మా కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ మహేందర్, ఎంపిపి సువర్ణ ఉమాజీ, ఎంపిటిసిలు తుకారాం, సోయల్ కో ఆప్షన్ నెంబర్ కిజర్ హుస్సేన్, ఉప సర్పంచ్, తోట మహేష్, నాయకులు అఖిల్ ఇఫ్తాత్, కారం నాని, పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు భూమిపూజ చేసిన సర్పంచ్

దహెగాం, ప్రభాతవార్త :
దహెగాం మండలంలోని పెసరకుంట గ్రామంలో సీసీ రోడ్డుకు సర్పంచ్ నక్క పద్మ సునిల్ ముందుగా కొబ్బరి కాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కళ్యాణి, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శంకర్, సతీష్, సునిల్, పెంట య్య, అంకులు, తులసిరాం, గ్రామస్థులు, పెద్దలు, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్‌తోనే పేదలకు సముచిత న్యాయం

### -మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్



చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త
జాతీయ కాంగ్రెస్ పార్టీ ద్వారా నే పేద ప్రజలకు సముచిత న్యాయం లభిస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.ఖాదర్‌పేట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మహేందర్ ఆధ్వర్యంలో 6 పథకాల గ్యారెంటీ స్కీం పై గడపగడపకు ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పేరుకుపోయిందన్నారు.ఇలాంటి ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు.కాగా మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల 2500, 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా 2 లక్షల రుణమాఫీ, ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి 15 వేలు వ్యవసాయ కూలీలకు 10 వేలు, వరి పంటకు 500రూ.బోనస్ గృహలక్ష్మి జ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు 5 లక్షలు,ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం క్రింద విద్యార్థులకు 5 లక్షలు,విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, 4000 నెలవారి పింఛన్, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా,రైతులకు 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతి నెల 4 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దిన్, పెండ్లి రాజేందర్, నాయకులు వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, లింగస్వామి, రవి నాయక్, వార్డ్ సభ్యులు రాజు, మధుకర్, నాయకులు ఉప్పుల దేవేందర్, సూరయ్య, ఐలుమల్లు, అశోక్, రాజ్ కుమార్, మల్లయ్య, కర్నాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### -నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు



ఖానాపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త
నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారంతో తక్కళ్లపెల్లి రవీందర్ రావు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులతో,సీనియర్ నాయకులతో కలిసి సోమవారం అయోధ్యనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను గడపగడపకు వెళ్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకయ్య, గ్రామ సీనియర్ నాయకులు పెండ్లి రాజు, కడుదూరి రాజు, కొంతం రాజు, గుగులోతు జగన్, తెజావత్ రాజు, ఎర్ర వరదరాజు, బానోతు మల్లేష్, వీరన్న, విజయ్, బాల్య మురళి, తేజావత్ నాగరాజు, మేడిద శ్రీనివాస్, భూక్యా వీరన్న, గుగులోతు వీరన్న, దారావత్ సంతోష్, భూక్యా భిక్షులు, కొర్ర భద్రు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్, సీనియర్ నాయకులు, వల్లే శ్రీనివాస్, గట్టి సారంగపాణి, మురళి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్య స్థాపనే బిఎల్‌ఎఫ్ లక్ష్యం



నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త
తెలంగాణలో బహుజనులకు రాజ్యాస్థాపనే లక్ష్యంగా బిఎల్‌ఎఫ్ పని చేస్తుందని బిఎల్‌ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ తెలియజేశారు. సోమవారం నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, నర్సంపేట బిఎల్‌ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐయు అభ్యర్థి పెద్దారపు రమేష్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ నల్లా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ బహుజనులకి రాజ్యాధికారం లక్ష్యంగా రాబోయే ఎన్నికలలో తెలంగాణలో 119 సీట్లకు బిఎల్‌ఎఫ్ పోటీ చేస్తున్నదని వెల్లడించారు.అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గం నుంచి అమరజీవి అసెంబ్లీ టైగర్‌గా పేరుగాంచిన మద్దికాయల ఓంకార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సమ ర్థుడైన బహుజన ముద్దు బిడ్డ పెద్దారపు రమేష్‌ను బరిలోకి దింపామని తెలిపారు. బహుజన ప్రజానీకం బిఎల్‌ఎఫ్ బలపరిచిన అభ్యర్థులను గెలించుకొని చట్టసభలకు పంపించి రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు.

### ఎంసిపిఐయు అభ్యర్థి పెద్దారపు రమేష్‌ని బలపరుస్తూ పేదల భారీ ప్రదర్శన..

ఎంసిపిఐయు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా పెద్దారపు రమేష్ ప్రకటించడాన్ని స్వాగతిస్తూ నర్సంపేట అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు పేదల భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అమరజీవి మద్దికాయల ఓంకార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు.ప్రదర్శనను బిఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగ సుధ, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా నాయకులు సంగతి మల్లి కార్జున్, కేశెట్టి సదానందం, అల్లి సాబ్, గాజుల వెంకటయ్య, సీతారాములు, సంగతి కిరణ్ కుమార్, దామ సాంబయ్య, గిశపాక కొమురయ్య, నాగెల్లి భాస్కర్, స్టాలిన్, బిందు, నకిరబోయిన భవాని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏండ్ల కళ.. సాకారమైన వేళ..

-కాటారంలో ఆర్డీఓ కార్యాలయం ప్రారంభం -ప్రారంభించిన జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ -కాటారం మొదటి ఆర్డీఓగా నారాయణ బాధ్యతలు



కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కాటారం సబ్ డివిజన్ ప్రాంత ప్రజలకు ఎన్నో ఏండ్ల కళ సాకరమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఆర్డీఓ కార్యాలయం కాటారం మండలకేంద్రంలో ఏర్పాటుకు ప్రభుత్వ తుది నోటిఫికేషన్‌ను జారీ చేసింది. దీంతో అధికారులు కాటారం మండలకేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిధి గృహాన్ని తాత్కలికంగా ఆర్‌డిఓ కార్యాలయంగా ఉపయోగించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా సోమవారం పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధుతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పడ్డ కాటారం ఆర్డీఓ కార్యాలయానికి ఆర్డీఓగా నారాయణ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈకార్యక్రమంలో కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపిటీసీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, పలిమెల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, ఇతర శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిజెపిలో పలువురు చేరిక



కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కాటారం మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, నిడిగొండ పున్నం ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి సునీల్ రెడ్డి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. వనపర్తి రాజబాబు, వనపర్తి శంకరయ్య, కొండ్ర దుర్గా రత్నం, దయ్యపు రమేష్, గడ్డం చంటి పలువురు చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య

కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కాటారం ఆర్డీఓ కార్యాలయ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించని కాటారం తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపిపి ప్రతిపక్షానికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలను ఆర్డీఓ కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాల్సిన తహశీల్దార్, బిఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ కేవలం బిఆర్ఎస్ అధికార ప్రజాప్రతినిధులను మాత్రమే ఆహ్వ నించి, కార్యాలయాన్ని హుటాహుటిన ప్రారంభి ంచిన తహశీల్దార్‌ను తక్షణమే కాటారం నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలో కనీస వసతులు, కుర్చోవడానికి కుర్చీలు సైతం లేకున్నా గానీ ఎన్నికల కోడ్ వస్తుందని, ప్రచారంలో చెప్పుకోవడానికి పనికొస్తుందనే ప్రధాన ఉద్దేశ్యంతో కార్యాలయాన్ని దొంగచాటుగా ప్రారంభించారని ఆరోపించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే మండలంలో



ఎన్నికల కోడ్ సక్రమంగా అమలు చేసే తహశీల్దార్‌ను కాటారంకు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో గానీ, సిబ్బందితో వ్యవహరిస్తున్న తీరు కూడా సక్రమంగా లేకపోగా ప్రజాప్రతినిధులను అగౌరవపరుస్తున్న కాటారం తహశీల్దార్ నాగరాజుపై శాఖపరమైన చర్యలు తీసుకోకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపడుతామని ఎంపిపి సమ్మయ్య తెలిపారు.

## మేడిపల్లి నూతన జీపి కార్యాలయం ప్రారంభం

-ప్రారంభింపజేసిన జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్



కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, స్థానిక సర్పంచ్ సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీలలో గిరిజన విద్యార్థుల ప్రతిభ

-రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక -అభినందించిన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ జేకె బుచ్చయ్య



కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 8న జరిగిన 67వ ఎస్‌జిఎఫ్ఐ బాలుర ఖోఖో పోటీలలో కాటారం ట్రైబల్ వేల్ఫేర్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. అండర్ 17 ఇయర్స్‌లో పి.తేజస్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈనెల 13, 14, 15తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్నారని ఎస్‌జిఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా సెక్రటరీ ఎస్.రమేష్ తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్‌జిఎఫ్ హ్యాండ్ బాల్ అండర్ 19ఇయర్స్ విభాగంలో టి.జితేందర్, బి.నరేష్, బి.వంశీ, జే.శేషు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈసందర్భంగా గిరిజన గురుకుల కళశాల ప్రిన్సిపాల్ జేకె బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, పిడి మంతెన శ్రీనివాస్, పిఇటి సతీష్, కోచ్ వెంకటేషన్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా కాన్షీరాం 17వ వర్ధంతి వేడుకలు



కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో సోమవారం కాన్షీరాం 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా బొడ్డు రాజబాబు మాట్లాడుతూ..బహుజన రాజ్యాధికార పితామహుడు, బహుజనుల ఆశాజ్యోతి, బహుజన బాంధవుడు, రాజ్యాధికారం కోసం, బహుజనుల బ్రతుకులు మార్చడం కోసం తన కుటుంబాన్ని వదులుకొని జీవితాన్ని సమాజం కోసం త్యాగం చేసిన గొప్ప సంఘసంస్కర్త, రాజకీయ పండితుడు కాన్షీరాం అని కొనియాడారు. కాన్షీరాం ఆశయ సాధన కోసం నడుస్తూ రాజ్యాధికారం కోసం నేటి యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు, బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మౌలానా, సెక్టార్ అధ్యక్షులు బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రమైన గారెపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా గల చౌరస్తాలో సోమవారం సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాసన, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఛత్రపతి శివాజీ ఆదర్శ పరిపాలన కొనసాగించాలని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో మానెం రాజబాబు, గోనె రవి, మాచర్ల రాజేందర్, పసుల శంకర్, బీమల రాజు, గౌరోజు రోషయ్య, గోనె మహేష్, పసుల రమేష్, సతీష్, సాంబరాతి తిరుపతి, రాము, తోట రాజేష్, అడువాల అంజి, తోట శేఖర్, తోట రాజు, గోనె వెంకటస్వామి, ముక్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అందుబాటులో

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని ఆరోగ్య ఉపకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముద్దునూర్ గ్రామంలో సోమవారం ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళి అధికంగా డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవూరి సురేందర్ రెడ్డి, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర రావు, ఎంపీటీసీ కొంగర అరుణ రవి, డాక్టర్స్ విజయ్‌కుమార్, మౌనిక, ఉపసర్పంచ్ లత శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




# వినయ్‌భాస్కర్ ఓటమి భయంతోనే నాపై అట్రాసిటీ కేసు పెట్టించారు

**నాయిని రాజేందర్‌రెడ్డి వెనుక మంత్రి ఎర్రబెల్లి,ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఉన్నారు**
**కేసులకు భయపడే వ్యక్తిని కాదు**
**మీడియా సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి**



హన్మకొండ,ప్రభాతవార్త

ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ రాబోయే ఎన్నికల్లో ఓటమి భయ ంతోనే పెద్దమ్మగడ్డకు చెందిన అంబేద్కర్ రాజు చేత నాయిని రాజేందర్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆరోపించారు. సోమవారం హన ్మకొండ హంటర్‌రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆరు గ్యారంటీల అంశాల మీద రెండు రోజుల క్రితం 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డకు వెళ్లామన్నారు.నాయినిఅ నుచరుడు అంబేద్కర్ రాజు మమ్మల్నీ అక్కడ ప్రచారం చేయకుండా ఆపి ఇక్కడ ప్రచారం చేయుద్దని మాపై దాడీ చేసి ప్రయత్నం చేసాడని తెలిపారు.ఇది నాయిని అడ్డాఅని ఇక్కడకు రావొద్దని గొడవ చేయడం కరెక్ట్ కాదన్నారు. ప్రజాస్వామ్యంలో అందరికీ అధికారం ఉందని, వాళ్లే 2దిక్కుల అటాక్ చేశారన్నారు. మేము 100 మంది ఉన్నామని వాళ్లు 10మంది ఉన్నార న్నారు. అడుగడుగునా అడ్డుపడ్డారుఎస్సీ సెల్ సేవ దళ్ నాయకులు అశోక్‌ని విపరీతంగా రాడ్లు కట్టెలతో మహిళ నాయకులు కత్తుల కవితను, రేణుకను కొట్టారన్నారు.మేము పిటిషన్ ఇచ్చా మని వాళ్లు ఇచ్చారు.కాలనీ వాసులు కూడా మాకు మద్దతుగా ఉన్నారన్నారు.చట్టానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.మీ మీద వాళ్ల మీద పెడుతున్నాం అని చెప్పారు.చట్టాన్ని నమ్ముకు న్నామన్నారు.అంబేద్కర్ రాజు అయితే ఏంది నాయిని అయితే ఏంటి గతంలో అనిశెట్టి వేపన్ కేసులో మంత్రి దయాకర్‌రావు అండగా ఉన్నార న్నారు.అంజనేయస్వామి భూమి కబ్జా కేసులో కూడా ఉన్నావు అని అన్ని కేసుల్లో నువ్వు కుమ్మకు అయి రేవూరి ప్రకాష్‌రెడ్డిని ఓడించిది నువ్వేనని నాయిని విమర్శించారు.నేను ఎప్పుడు ఎస్సీలను కించపరాచలేదన్నారు.దళిత సామాజిక వర్గమే నాకు అండన్నారు.నా మీద ఎస్సీ,ఎస్టీ అ ట్రాసిటీ కేసు పెట్టడం అన్యాయం నాకు కేసులు కొత్త కాదన్నారు.బెదిరింపులకు నేను భయపడన్నారు.రాత్రికి రాత్రే ఎలా కేసులు పెడతారన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలను బహిష్కరించండి

**బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టండి**
**మావోయిస్టు రాష్ట్ర పార్టీ ప్రజలకు పిలుపు**



హన్మకొండ,ప్రభావార్త

బిజెపికి మద్దతు ఇస్తున్న అవకాశవాద బిఆర్ఎస్‌ను తరిమికొట్టాలని ప్రతిపక్ష పార్టీలను నిలదీయాలని మావోయిస్టు రాష్ట్ర కమిటీ పేరుతో సోమవారం ఓ లేఖను మీడియాకు విడుదల చేస్తూ ప్రజలకు పిలుపునిచ్చింది.బ్రహ ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బిజెపిని,బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశవాద బిఆర్ఎస్‌ను తన్ని తరమండి అని పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీలన్నింటిని నిలదీసి అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని తెలిపారు.ప్రజాస్వామిక తెలంగాణను సాధించు కుందామని పేర్కొన్నారు.నూతన ప్రజాస్వామిక విప్ల వాన్ని విజయవంతం చేద్దామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుందడంతో గెలుపుల కోసం పార్లమెంట్ పార్టీలని ౖ సన్నాహాలు చేసుకుంటున్నాయన్నారు.అధికార పార్టీ బిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షాలు నువ్వా నేనా అన్నట్లుగా ప్రజలకు ఇస్తున్న వాగ్దానాలు పోటీపడి మరీ ప్రతిసున్నా ్నయని పేర్కొన్నారు.అధికారం కోసం అత్యంత అవినీతి పరులు దుర్మార్గులు గత పాలనలో చేసిన అవినీతి అక్రమాలన్నింటిని మరిచి మేము నిజాయితీ కలిగిన అవినీతి రహిత పారదర్శకమైనపాలకులమంటూ సిగ్గూ ఎగ్గూ లేకుండా ప్రజల వద్దకొస్తున్నారని వివరించారు. పాలక ప్రభుత్వాలపై విసుగు చెంది నిస్పృహలకు లోనై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న ప్రజలను నమ్మించడానికి ప్రజల తక్షణ అవసరాలను డిమాండ్లను ప్రజలను ఆకర్షించే విధంగా ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు.అధికారం ఉన్నంత కాలం ప్రజల సంక్షేమాన్నిప్రజల మౌళిక సమస్యలను గాలికి వదిలిన బూర్జువా పార్లమెంటరీ పార్టీలన్నీ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి సిద్దమయ్యాయని వివరించారు.అధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా ప్రజల రాజకీయ వెనక బాటు తనాన్ని ఆసరా చేసుకుని అబద్ధపు వాగ్దానాలు డబ్బు మద్యం,కులం మతం అనే దుర్మార్గులనుఒట్ల కోసం ఉపయోగించుకుంటున్నారని వివరించారు.గత 10 ఏళ్ల నుండి తెలంగాణ ప్రజలను దగా చేసిన బిఆర్ఎస్ మూడో సారి అధికారాన్ని చేపట్టడానికి సిద్దమై ందని పేర్కొన్నారు.ఈ మహత్తర మహోన్నత లక్ష్యాన్ని పీడిత ప్రజా బాహుళ్యపు ప్రయోజనాల కోసం రైతాంగం అన్ని ప్రగతిశీల సామాజిక శక్తుల సహకారంతో కార్మికవర్గం దీనిని సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# బంగారు తెలంగాణ బిజెపితోనే సాధ్యం

**-బిజెపి నాయకుడు కర్ర శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

బంగారు తెలంగాణ బిజెపి పార్టీతోనే సాధ్యమని బిజెపి జన గామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ ఎస్ నాయకులు కింద స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు అక్రమాలకు పాల్పడి జేబు దొంగల్లాగా మారారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పంపించే నిధులు దారి మళ్లిస్తూ ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు కేంద్రం పేరు చెప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం పేరు చెప్పుకుంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు.పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమాయకపు పేద ప్రజలను మాయ మాటలతో మోసం చేస్తున్నారని అన్నారు.పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి కి ఓటమి తప్పదని, దయాకర్ రావు ఓటమి బిజెపితోనే సాధ్యమని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపికి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గద్దం నరేందర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, జిల్లా నాయకులు రవీందర్ రావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారె అశోక్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్, మండల కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



రాయపర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని మైలారం గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశా లలోని విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి మామిడాల రవీందర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పూర్వ విద్యార్థి అమ్మ నాన్నల చేతుల మీదుగా జెడ్పీటీసి రంగు కుమార్ గౌడ్, సర్పంచ్ లేతాకుల సమతి యాదవ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండాలని,ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నో కార్యక్రమాల ద్వారా బడులను బలోపేతం చేస్తుందన్నారు.ఒక ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత తన స్వగ్రామమైన తను చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత పేద విద్యార్థులకు సహాయం చేయాలనే సంకల్పం చాలా గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వార్డ్ మెంబర్, దాతలు బుచ్చమ్మ రాంరెడ్డి, డైరెక్టర్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు వందేమాతరం ఫౌండేషన్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉప్పలయ్య, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళిత బంధు ప్రొసీడింగ్ కాపీ అందజేత



రాయపర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని మైలారం గ్రామానికి చెందిన దళిత బంధు పథకం లబ్ధిదారుడు అయిన సంకినేని ఎల్లస్వామికి దళిత బంధు ప్రొసీడింగ్ కాపీను సోమవారం ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి కిషన్, ఎంపీఓ తుల రామ్మోహన్, సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్‌కు ఘన సన్మానం



మహాముత్తారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ నీతి అయోగ్ సంకల్ప్ సప్తాహ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ మీటింగ్‌లో పాల్గొని వచ్చారు. ఈసందర్భంగా సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్‌ను ములుగుపల్లి పంచాయతీ పాలకవర్గం ఉపసర్పంచ్ దయ్యాల మీన ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, వార్డు సభ్యులు కొర్రెల్ల సమ్మయ్య, వీరస్వామి, చిర్ర లీలాదేవి, పెద్దల సువర్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



మహాముత్తారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలకేంద్రంతో పాటు నేతాకానీపల్లికి చెందిన దుర్గం ఈశ్వరి క్యాన్సర్ వ్యాధితో ఇటీవలే మరణించింది. పాగె పోచయ్య కుటుంబ సభ్యులను, కొండా నడువలి కుమారుడు నియాన్స్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి పిల్లలను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉండి ఆదుకుంటానని వారికి భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

మహాముత్తారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను సోమవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన విషయంలో చేతగాని బిఆర్ఎస్ ప్రభుత్వం దోషులను పట్టుకోవడం మరచి కాంగ్రెస్ పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్ చేస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పి ఓడిస్తారని తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, పుట్టపాక రాజయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూబీన్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగమల్ల మల్లేష్, శ్రీపతి శ్రీనివాస్, లింగమల్ల రాజు, వావిళ్ల రవీందర్, వావిళ్ల సుమన్, పుట్టల దేవేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టల వెంకటేష్‌తో పాటు నాయకులను ముందస్తు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# ప్రచార హోర్డింగ్‌లను తొలగించిన జీపి సిబ్బంది

కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయిన సందర్భంగా, మోడల్ కోడ్ కండక్ట్ ఇమిడియట్‌గా ఎఫెక్ట్ అయిన సందర్భంగా కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో గల రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచార హోర్డింగ్‌లను సోమవారం నుండి తొలగింపజేస్తు న్నారు. అధికారుల ఆదేశాల మేరకు ప్రచారాలకు సంబంధించిన ఫ్లెక్సీలు ఇతర బ్యానర్‌లను తొలగించడం జరుగుతుందని కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ సంఘం భవన నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, సరస్వతి గ్రామైక్య సంఘాల కొరకు భవనం మంజూరు కాగా గ్రామ సర్పంచ్ పెరుమండ్ల శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్‌లు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి మహిళా బిల్డింగ్ సాంక్షన్ చేసినందుకు గాను ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.వచ్చే రోజులు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసాని రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, కొండ్రెడ్డి మహేందర్ రెడ్డి, చింతల జయేందర్ రెడ్డి, మన్నుర్తి అన్వేష్, కొల్లూరి మల్లయ్య, మంద నరేందర్, ఉడుగుల సాంబయ్య, వట్టే గణేష్, మూడు గ్రామ సంఘాల కమిటీ సభ్యులు చింతకింది సుజాత, ఎండి ఫర్జానా, చిలపాక ఎలీషా, విమల, అరుణ, మీనా, గ్రామ సంఘాల వివోఏలు శ్యాంసుందర్, శరత్ బాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**



మండల కేంద్రంలో గ్రామైక్య మహిళా సంఘ నూతన భవన నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వివో అధ్యక్షురాలు ముంజు లక్ష్మి, గోపు మమతలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివో సంఘం అధ్యక్షులు యాటకల్ల శ్రావణి, హంస స్వప్న, వివోలు మారేల్ల కోమల ఆమని, సుధా మంజుల, సీసీ కట్టయ్య, ఎంఎస్‌ఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం

**-బానోతు లక్ష్మణ్ నాయక్**

**నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు.ఏఐసీసీ సభ్యు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు లక్నేపల్లి గ్రామంలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ యూపిఐ చైర్ పర్సనల్ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500, 500రూ లకే సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు



ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు,వరి పంటకు రూ.500 బోనస్,గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు,ఇల్లు లేని వారికి ఇంటి స్థలం అండ్ 5 లక్షలు,ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షలు, విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత పథకం ద్వారా 4వేలు నెలవారి పించన్, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా, రైతులకు 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతి నెల 4 వేలు నిరుద్యోగ బృతి,పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని గ్రామ ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించిన అనంతరం బానోతు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉండి స్థానిక శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గంలో ఎన్ని ఇండ్లు నిర్మించారో చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమానారెడ్డి, కత్తి కిరణ్ గౌడ్, గజ్జి రాజు, చీకటి ఓదెలు, ఐలోని అశోక్ రెడ్డి, ఎంబాడి శివ గణేష్, రూపిక శ్రావన్ కుమార్, కొర్ర శోభన్, గుర్రం అచ్చయ్య, కుమారస్వామి, సంతోష్, కమలాకర్, డక్క శ్రీనివాస్, బండారు చందర్ రావు, నర్సింహా రాములు, జినకల సంపత్, మడిపెల్లి రాములు, గోపి నాయక్, కొమ్మలు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి



**నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్ మరియు నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ ఆధ్వర్యంలో సోమవారం పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ అధ్యక్షతన ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 5177 వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుండి ఫీజులు వసూళ్లు చేయకుండా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు.అంతేకాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్లను పెంచాలన్నారు.గత 5 సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్స్‌ని పెండింగ్‌లో ఉంచి విద్యార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు.స్కాలర్ షిప్స్ పెండింగ్‌లో ఉంచడం వలన ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు చెల్లించాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కావున వెంటనే ఈ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ వివిధ మండలాల అధ్యక్షులు భూక్యా అనిల్, మంద శివ, అజ్మీరా రాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాధి కల్లేపల్లి సుధాకర్ కూడిక యాది సభను విజయవంతం చేయండి

**నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



అక్టోబర్ 11న దళిత వాది న్యాయ వాధి కల్లేపల్లి సుధాకర్ కూడిక యాది సభను విజయవంతం చేయండి అని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అన్నారు.సోమవారం నర్సంపేట టౌన్ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏబిఎస్ ఎఫ్ నర్సంపేట నియోజకవర్గం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సమావేశానికి సభాధ్యక్షులు వంశీ వ్యవహరించగా ముఖ్య అతిథిగా బోట్ల నరేష్ మాట్లాడుతూ అక్టోబర్ 11న దళిత న్యాయవ్యాధి కల్లేపెల్లి సుధాకర్ కూడిక యాది సభను విజయవంతం చేయండి అన్నారు.ఇటీవల నర్సంపేట పట్టణానికి చెందిన దళితవాది న్యాయవాది అంబేద్కర్ వాది ఇటీవల కల్లేపెల్లి సుధాకర్ అనారోగ్యంతో అకాల మరణం చెందాడు.దళిత మాదిగ కుటుంబంలో కల్లేపెల్లి సుధాకర్ రెక్కకడితే డొక్కాడే కుటుంబంలో జన్మించిన బాల్యం నుండే అసలు ఐపోయింది ఎన్నో కష్టలను ఎదుర్కొని అప్పటి సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుకున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు శివ, శ్రీకాంత్, ప్రమోద్, రవి, కిరణ్, ప్రసాద్, రఘు, కృష్ణ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సోమవారం వినతి పత్రం అందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో శతమాతమవుతుదని ప్రధానంగా సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కేజీవీబీలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జిలు పెంచామని ప్రకటించిన అమలు కాకపోవడం లేదు గత సంవత్సర కాలం నుంచి హాస్టల్ బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల వార్డెన్ అప్పులు చేసి మరి తీవ్ర ఇబ్బంది గురవుతూ ఉన్నారని ఆయన అన్నారు.గత 4 ఏళ్ల నుండి సుమారు 5177 కోట్ల రూపాయలు



స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ కట్టలేక చదువులు మానేస్తున్న పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, అర్జున్, కృష్ణ, రాజు, ప్రశాంత్, కిరణ్, కిషోర్ విద్యార్థులుపాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## కోనాపురం యువకుడు చంద్రనవీన్‌కు డాక్టరేట్

**చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన క్రరె చంద్రనవీన్ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ముంబైలోని సెంట్రల్ యూనివర్శిటీలో స్పోర్ట్స్ విభాగంలో పీజీ పూర్తి చేసి కోల్కతాలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ అకాడమీ ఆఫ్ ఇండియాలో ఆరు నెలల పాటు స్పోర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ పొందారు.అనంతరం చెన్నైలోని అన్నమాలై యూనివర్శిటీలో ఎంఫిల్ చేరాడు అన్నారు.అక్కడే ప్రొఫెసర్ డాక్టర్ చిన్నయన్ సమక్షంలో ఎఫెక్ట్ ఆఫ్ ఏరోబిక్ అండ్ మూవింగ్ సర్క్యూట్ ట్రైనింగ్ ఆన్ సెలెక్టెడ్ మోటర్ ఫిట్నెస్ కాంపోనెంట్స్ ఎమాంగ్ యూనివర్శిటీ మెన్ స్టూడెంట్స్ అనే అంశంపై పిహెచ్డి పూర్తి చేశాడు అన్నారు.ఈ మేరకు ఇటీవలే యూనివర్శిటీ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి విద్యశాఖ మంత్రి డాక్టర్ పున్‌ముడి చంద్రయాన్ 3 డైరెక్టర్ డాక్టర్ వెరుముత్తవెల్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కార్తిషన్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును అందుకున్నార న్నారు.గ్రామీణ ప్రాంతంలోని కలమ్మ సాంబయ్య దంపతుల మూడో కుమారుడు చంద్ర నవీన్ తన ప్రతిభను చాటుకుంటూ ఇలా డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల బంధువులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే చంద్ర నవీన్‌ను గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి


**దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రిలో కానుపులు అయ్యేలా చేయాలని మాస శిశు సంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం ప్రసవాలు అయ్యేలా చేయాలన్నారు.గర్భవతి నమోదులు చేయాలన్నారు.ప్రతి సోమవారం ఆసుపత్రిలో గర్భవతుల పరీక్షలు నిర్వహిస్తారన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉచిత రవాణా సౌకర్యం ఉచిత వైద్యం కేసీఆర్ కిట్టు పారుతోషకం మందులు నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు.అనంతరం పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అనంతరం రోగులకు పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, భరత్ కుమార్, దుర్గా, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ్, స్టాఫ్ నర్సు సబిత తదితరులు పాల్గొన్నారు.

## టెక్నో జిట్స్-2023 వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



స్థానిక నర్సంపేట జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ టెక్నో జిట్స్ 2023 వాల్ పోస్టర్లు సోమవారం ఆవిష్కరించారు. కళాశాలలో ఈ వేడుకలు ఈ నెల 11 నుండి ప్రారంభం అవుతున్నందున వాగ్దేవి, జయముఖీ కళాశాల ప్రెసిడెంట్ సిహెచ్ నర్సింహా రెడ్డి చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ని విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాస రావు, ట్రెజర్ శ్రీ జి శంకర్ రెడ్డి, డీన్ అకడమిక్ హమీద్ పాషా, ఈఈఈ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ డి.రజనీ కుమార్, సివిల్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ సందాని, మెకానికల్ హెడ్ జవహర్, ప్రొఫెసర్ రామకృష్ణ, వరుణ్, పున్నం చందర్, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**సిఎం కేసిఆర్‌తో ములుగు జిల్లా అభివృద్ధి**
**నాగజ్యోతి గెలుపుకు బాధ్యతగా పనిచేయాలి**
**ప్రతి కార్యకర్త కు అండగా బిఆర్ఎస్ పార్టీ**
**ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**



**ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ, ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జ్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ జంక్షన్‌లోని ఎన్ఎస్ఆర్ సమావేశపు హాలులో సోమవారం వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెలీ ్స, జిల్లా ఎన్నికల ఇంచార్జ్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాటి ఉద్యమ కాలం నుండి నేటి వరకు కార్యకర్తల పాత్ర ఎనలేనిదని తెలిపారు. బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి, నిరుపేద కుటుంబానికి చెందిన బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ములుగు జిల్లాపై సిఎం కేసిఆర్‌కు ఎనలేని ప్రేమ ఉందని, అందులో భాగంగానే జిల్లా ఏర్పాటు, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేశారని, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మల్లంపల్లి ప్రాంత ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మల్లంపల్లి కేంద్రంగా మండలం ప్రకటించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు బారాసా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారని పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల ప్రజలకు నాకు ప్రత్యేక అనుబంధం ఉందని, రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడానికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ములుగు బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని వెంకటాపూర్ మండలం నుండి 5 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించాలని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, వెంకటాపూర్ ఇంచార్జ్జి సాంబారి సమ్మరావు, మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు అజ్మీర ధరంసింగ్, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు మల్క రమేష్, డిసిసిబి డైరెక్టర్లు మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాల్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మేడబోయిన అశోక్, పీఏసీఎస్ చైర్మన్‌లు దూదిపాల చంద్రారెడ్డి, కాసర్ల కుమార స్వామి, మాజీ మండల అధ్యక్షులు కూరేళ్ల రామాచారి, మేడారం డైరెక్టర్ తండ రమేష్, మాజీ ఎంపీపీ ఆషాడపు దేవేందర్, బిఆర్ఎస్ నాయకులు పుల్లి బాయి, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, రామిళ్ల రాజేందర్, బాషబోయిన పోశాలు, పత్తిపల్లి ఎంపీటీసీ మహేష్ నాయక్, జహీర్ పాషా, నర్ర భద్రయ్య, జ్ఞానేందర్, చీకటి మధు, గోవిందు రాజ్ కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అభివృద్ధి ఏంటో చూపిస్తా

**ములుగులో గడప గడపకు 6 గ్యారంటీ**
**స్కీముల పథకాల ప్రచార కార్యక్రమంలో**
**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ములుగు పట్టణ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకు 6 గ్యారంటీల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి అంటే చూపిస్తానని ఆమె తెలిపారు. పేద ప్రజల కోసం అహర్నిశలు పనిచేసే నన్ను ఓడించేందుకు బిఆర్ఎస్ నాయకులు యత్నిస్తున్నారని అన్నారు. మీకు ఇల్లు ఇస్తామని, దళిత బందు, బీసీ, మైనార్టీ బందు ఇస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారని, గడిచిన తొమ్మిదేళ్ల కేసిఆర్ పాలనలో చెయ్యని అభివృద్ధి, మళ్లీ గెలిపిస్తే చేస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కేసిఆర్ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ లు సోనియా గాంధీ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ప్రతి నెల రూ. 2500 లు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసాలో కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు, కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు, వరి పంటకు రూ. 500 లు బోనస్ ఇస్తామని అన్నారు. ప్రతి కుటుంబానిక 200 యూనిట్లు ఫ్రీ, ఇల్లులేని వారికి రూ. 5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, విద్యార్థులకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, చేయూత పథకంలో రూ. 4 వేలు వృద్ధులకు పింఛన్‌లు, రూ. 10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ప్రజలకు ఇస్తామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, నాయకులు వంగ రవి యాదవ్, బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యాయణ, పల్లె జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొనా న్నరు.

## బిజెపి నుండి బిఆర్ఎస్‌లోకి చేరిక

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి**
**ఆహ్వానించిన ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి**



**ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** బీజేపీ పార్టీ ములుగు మండల మాజీ అధ్యక్షులు, ఎంబీసీ కులాల అధ్యక్షులు బాణాల రాజ్ కుమార్ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే వెంకటాపూర్ మండలం పాపయ్య పల్లె గ్రామానికి చెందిన బిజెపి ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు పల్లెర్ల సతీష్, మండల మాజీ కార్యదర్శి బోడ నవీన్, గ్రామ మాజీ కార్యదర్శి బోడ రాజేందర్, సీనియర్ నాయకులు జక్కినపల్లి నర్స య్య, గొట్టిముక్కుల సుధాకర్ రెడ్డి, ఇజ్జిగిరి మహేందర్, మాజీ మహిళా సీనియర్ కార్యకర్త జక్కిన పల్లి రాజమ్మ, జక్కినపల్లి దేవమ్మ, బోడ కవితలను ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జ్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, నాయకులు బైకాని సాగర్, ముడుతనపల్లి మోహన్, దొడ్డపల్లి రఘుపతి, డోలి రమేష్, గంటల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఎస్‌లో విద్యార్థుల నమోదు పూర్తి చేయాలి

**సెక్టోరియల్ అధికారి అర్శం రాజు**



**వెంకటాపూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థులను ఎఫ్ ఆర్ ఎస్‌లో నమోదు చేయాలని సెక్టోరి యల్ ఆఫీసర్ అర్శం రాజు అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన మండల పాఠశాలల ప్రధానోపాధ్యా యుల స్పెషల్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఎఫ్ ఆర్ ఎస్‌లో నమోదు చేయాలని తెలంగాణ ప్రభుత్వం విద్యశాఖ ఆదేశించిందని తెలిపారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధిగా నమోదు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి సాంబయ్య, ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వాతి, సీఆర్పీలు దేవేందర్, కుమార్ పాడియా, అల్లం దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డిన కలిసిన ఎంపీటీసీ

**శాలువాతో సన్మానంచిన మహేష్ నాయక్**



**ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఇంచార్జ్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని పత్తిపల్లి ఎంపీటీసీ మహేష్ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ములుగు జిల్లా అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాకు వరాల జల్లు కురిపించిన సిఎం కేసిఆర్ కు బడే నాగజ్యోతిని గెలిపించి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ అజ్మీర ధరంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా సమస్యలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించా : ఎమ్మెల్యే సీతక్క

**నాపోరాటం ఫలితమే ప్రభుత్వం దిగివచ్చింది**
**మొఖం తెలియని నాయకుల మాటలు నమ్మవద్దు**



**మంగపేట అక్టోబర్09, ప్రభాతవార్త** ములుగు నియోజక వర్గంలో అనేక సమస్యలపై, అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అసెంబ్లీలో అనేక సార్లు ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగిందని దాని ఫలితమే మల్లంపల్లి మండలం, ములుగులో గిరిజన యూనివర్సిటీ, ములుగు మున్సిపాలిటీ, ఏటూర్‌నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా ప్రధా కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.తెలంగాణాలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి సురేందర్, హ్యూమన్‌రైట్స్ ఆర్‌టీఐ జిల్లా చైర్మెన్ బండా జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఎండీ ఇస్సా ర్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శులు మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, తూడి భగవాన్‌రెడ్డి, ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, నాయకులు ఉజ్వల్, దీగొండ కాంతారావు, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివరావు, గాదె శ్రావణ్‌కుమార్, ఎంపెల్లి సమ్మయ్య, ముత్తినేని ఆదినారాయణ, చాదమల్లన్న, టివీ హిదయతుల్లా, బోడ జయరాజ్, పల్నాటి సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొంరయ్య

**నియామక పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



**ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ విచ్చేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బీట్ల కొంరయ్య, బోడ రఘు, తాళ్లపల్లి సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి అనిల్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, ఎన్ఎస్‌యుఐ మామిడిశెట్టి కోటి తదితరులు పాల్గొన్నారు.

# తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నర్సంపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)**

ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా సోమవారం నర్సంపేట సబ్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది నర్సంపేట అంబేద్కర్ సెంటర్ వద్ద తపాలా సేవలను గురించి ప్రజలకు తెలియ జేయ డానికి అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్ మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్నటువంటి సేవలు ఉత్తరాల బట్వాడా మరియు అనేక రకాల బ్యాంకింగ్ సేవలు రికరింగ్ డిపాజిట్లు, సేవింగ్ ఖాతాలు, సుకన్య ఖాతాలు, మహిళా సమ్మాన్ సేవింగ్ ఖాతాలు, సీనియర్ సిటిజన్ ఖాతాలు, కిసాన్ వికాస్ పత్రాలు తదితర సేవలు అత్యధిక వడ్డీతో అందిస్తున్నామని మరియు వివిధ రకాల




పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ఇన్సూరెన్స్ ఖాతాలు, మరియు ఐపిపిబి వంటి బ్యాంకింగ్ సదు పాయాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ సదుపాయాలను వినియో గించు కోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పోస్టల్ అసిస్టెంట్ రాజన్, మరియు సిబ్బంది శాబుద్దీన్, సంపత్ కుమార్, రవి, లావణ్య, అనూష, రవళి, క్రిష్ణ, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.114.65కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, (ప్రభాతవార్త)**

పరకాల పట్టణంలో రూ.114కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభో త్సవాలు, శ ంకుస్థాపనలు సోమవారం చేశారు. మంత్రి కేటీఆర్ పరకాల పర్యటన సందర్భంగా ఎన్నికల కోడ్ కూయక ముందు ప్రారంభోత్స వ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పరకాల నూతన మున్సిపల్ భవనం రూ.4.80 కోట్లతో, మిషన్ భగీరథ పనులకు 38కోట్లు తాహశీల్దార్ కార్యాలయం రూ.2.15కోట్లు చలివాగు చెక్ డ్యాం, రూ.2కోట్లతో మాడ్రన్ దోబీ ఘాట్ రూ.13కోట్లతో డిగ్రీ కళాశాల భవనానికి రూ.14కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రూ.29కోట్లతో పరకాల నుండి దామెర వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయ కత్వంలో తెలంగాణ రాష్ట్రం దశల వారిగా అభివృద్ధి చెందుతూ వచ్చిందని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటు న్నాయ ని అన్నారు. గడిచిన అప్పట్లో కరెంట్ కోతలతో ఇబ్బంది పడిన రాష్ట్రం నేడు మిగులు విద్యుత్ సాధిస్తుందని అన్నారు. నీటి కొరతతో ఇబ్బంది పడిన రాష్ట్రం నేడు మిషన్ కాకతీయతో రైతులకు సాగునీరు పుష్కలంగా అందిస్తుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూ పంటల దిగు బడిని భారీగా పెంచిందని గర్వంగా చెప్పుకో వచ్చని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత, వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్‌రెడ్డి, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోమరంభీం స్ఫూర్తితో పోరాడాలి

**మహబూబాబాద్, అక్టోబర్09, (ప్రభాతవార్త)**



కోమరంభీం స్ఫూర్తితో ఆదివాసిలు తమ హక్కుల కోసం పోరాడాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం కోమరంభీం వర్ధంతి సందర్భంగా పట్టణ శివారులో ఏటిగడ్డతండాలో ఉన్న కోమరంభీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసిల హక్కుల కోసం అడవిపై పూర్తి అధికారాలు దక్కాలని జల్ జంగిల్ జమీన్ నినాదంతో జోడేఘాట్ ప్రాంతంలో అనేక గ్రామాల గిరిజనులను ఏకం చేసి నైజాం నిరంకుశ పాలనపై యుద్ధాన్ని ప్రకటించి పోరాడి హక్కులను సాధించిన గొప్ప పోరాట యోధుడు కోమరంభీం అన్నారు. నేడు ఆదివాసి గ్రామాలలో ఉన్న అటవి సంపద ఖనిజాలను పాలకులు కార్పోరేట్ సంస్థలకు అప్పగించి ఆదివాసీలను నిరాశ్రయులను చేస్తున్నారని 1/70పిసా చట్టం అమలు జరిపి ఆదివాసులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్, వైఎస్సార్‌టిపి రాములునాయక్, కౌన్సిలర్ భూక్య శ్రీను, తుడుందెబ్బ వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

## నర్సంపేట నియోజకవర్గ

# దళితులకు శుభవార్త

### -నియోజకర్గానికి మరో 350 దళిత బంధు యూనిట్ల మంజూరు

### -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)**



నర్సంపేట నియోజకవర్గ దళితులకు శుభవార్త. నియోజకర్గానికి మరో 350 దళిత బంధు యూనిట్ల మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జీవో నెంబర్ 69 ద్వారా ఉత్తర్వులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. ఎస్‌డిఎఫ్ గ్రాంట్ ద్వారా నియోజకవర్గానికి మరో రూ.6 కోట్ల నిధులు మంజూరు అయినవని అన్నారు. కమ్యూనిటీ భవనాలు, గ్రావెల్ రోడ్లు, ఇతర నిర్మాణ పనుల కోసం ఎస్‌డిఎఫ్ నిధులు వినియోగించాలని అధికారులకు సూచనలు చేశారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులకు పంటల

# నష్టపరిహారం చెక్కులు పంపిణీ

**దుగ్గొండి, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)**



అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెక్కులను సర్పంచ్ ముదరకోల శారదకృష్ణ పంపిణీ చేశారు. మండలంలోని చలపర్తి గ్రామంలో సోమవారం మార్చిలో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పంటలు నష్టాపోయిన రైతులు అధైర్య పడవద్దని ఎకరానికి రూ.10 వేల చొప్పున అందచేస్తు న్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి రైతుకు అండగా నిలుస్తున్నాడన్నారు. 262 మంది రైతులకు చెక్కులు అందచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో దయాకర్, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్, రమేష్, నల్ల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని మీడియా జర్నలిస్టులకే ప్రాధాన్యత

### -జీవో నెం.239ని తుంగలో తొక్కిన అధికారులు

**మహబూబాబాద్, అక్టోబర్09, (ప్రభాతవార్త)**



జిల్లాలో పనిచేయని కొంతమంది మీడియా జర్న లిస్టులకే ప్రాధన్యమిచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలు ఇచ్చారని సీనియర్ జర్నలిస్టు తోకల రాంచంద్రు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ల డేవిడ్‌కు సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీవో నెం.239ప్రకారం అక్రిడిటేషన్ కార్డు జారికి ముందు నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించలేదన్నారు. ఒక సంవత్సర కాలానికి ఒక మీడియా సంస్థలో పనిచేసి మరో మీడియా సంస్థలో అక్రిడిటేషన్ కార్డులు పొందిన వారిపై, కోర్టు కేసులు ఉన్నవారిపై, ఉద్యోగులు, మీడియా సంస్థలో పనిచేయని వారికి అక్రిడిటేషన్ కార్డులు నిబంధనలకు విరుద్ధంగా జారీచేశారని ఆరోపించారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి అనర్హులను తొలగించాలన్నారు.

# జ్వరమే కదా అని నిర్లక్ష్యం చేయకూడదు

### -డిప్యూటీ డీఎం హెచ్ ఓ ప్రకాశ్

**చెన్నారావుపేట, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)**



మాములు జ్వరమే కదా అని నిర్లక్ష్యం చేస్తే అది క్రమేనా ప్రాణాంతకంగా మారే పరిస్థితి ఉంటుందని నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎర్రగడ్డ తండాలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక సిబ్బందిని కలిసి మందులు తీసుకోవాలి, ఒకటి రెండు రోజుల్లో తగ్గకుంటే వెంటనే పై దవాఖానకు వెళ్లాలనిసూచించారు. ఈ సందర్భంగా తండాలో ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి సరోజ, సిహెచ్‌ఓ వెంకటేశ్వర్ రావు, హెల్త్ సూపర్‌వైజర్ రామేల్, వైద్య సిబ్బంది శివాజీ, సార్యా, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

### -రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్ డా.టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 9 (ప్రభాతవార్త) :**

రైతుబంధవ్వుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. సోమవారం సీఎం కేసీఆర్ ఆశీస్సులతో హైదరాబాద్‌లోని రైతుబంధు సమితి కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్య రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుసంక్షేమానికి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతులకు 24గంటలు ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న తనను రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్‌గా నియమించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి, జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి తాటికొండ సురేష్‌కుమార్, సర్పంచ్ సోమిరెడ్డి, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, జిల్లా నాయకులు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు రాజయ్యను శాలు వాతో సన్మా నించి పూలబోకేలు అందచేసి శుభా కాంక్షలు తెలిపారు.



# నగరాభివృద్ధి భూతద్దాలతో వెతకాల్సిందే

**అభివృద్ధి చేస్తే అతుకుల బొంతల రోడ్లు ఎందుకు ఉన్నాయి**

**చిన్న వర్షాలకే నగరం ఎందుకు మునుగుతుంది**

**బూతద్ధాలతో చూసినా కనబడని అభివృద్ధి**

**నాలాల్లో నిలిచిన నీటిలో పేవర్ పడవలతో నిరసన**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



*వరంగల్ అక్టోబర్ 09 ప్రభాతవార్త:*

గ్రేటర్ వరంగల్ మహా నగరంలో జరిగిన అభివృద్ధి సూక్ష్మ రూపంలో ఉండేసరికి బూతద్ధాలతో వెతికినా కనిపించడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఇంటింటికి బిజెపి ప్రతీ ఇంటికి మోదీ కార్యక్రమంలో భాగంగా సోమవారం 34వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు సామల నిరంజన్, 35వ డివిజన్ అధ్యక్షులు ఇనుముల అజయ్, ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని శివనగర్‌లో అసంతృప్తిగా నీటితో నిలిచిన నాలాల్లో పేపర్ పడవలను వేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన తూర్పు ఎమ్మెల్యే నరేందర్ నీ ఇంటి ముందే ఏడాదిగా అండర్ డ్రైనేజి పనులు ఎందుకు నిలిచి పోయాయాని ప్రశ్నించారు. చిన్న చిన్న వర్షాలకే నీ ఇంటితో పాటు 33,34 డివిజన్లలో వందల కొద్ది ఇండ్లు ఎందుకు నీట మునుగు తున్నాయని అన్నారు. నువ్ చేసిన అభివృద్ధి పేపర్లపైనే కనిపిస్తదా సూక్ష్మ రూపంలోనే కాదు బూతద్దాలు వెట్టి వేదికినా కనిపించదా అని నీలదీశారు. అభివృద్ధి అంటే పోలీసుల పహారాలో సంక్షేమ పథకాలు కార్య కర్తలకు అనుచరుకు పంచుకోవడం కాదు అసలు లబ్దిదారులకు అందాలని అన్నారు. నువ్ కొట్లాడి తెచ్చిన మూడువేల కొట్ల రూపాయల అభివృద్ధి ఎక్కడ చేసావో ప్రతీ పక్షాలకు చెప్పక పోయినా పర్వాలేదు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు భాహిరంగంగా శ్వేత పత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కనీసం రాబోయే ప్రభుత్వాలకు దొరక కుండానైనా ఆడిట్‌లో సర్దుబాటు చేసుకో లేకుంటే ప్రజల తిరుగుబాటుతో ముల్లె మూట సర్దుకోవాల్సి న పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి భైరి శ్యాం సుందర్, ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వేంకటేష్, భైరీ మురళీ కృష్ణ, భైరీ నాగరాజు, మాచర్ల దీన్ దయాళ్, మైదం వీరాస్వామి, శరత్, కనుకుంట్ల సాయి, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ లకు సన్మానం

*వరంగల్ అక్టోబర్ 09 ప్రభాతవార్త:*

ఇటీవల వైద్య ఆరోగ్యశాఖలో సీనియర్ అసిస్టెంట్ నుండి ఆఫీస్ సూపరింటెంచెంట్‌గా పదోన్నతి పొందిన హనుమకొండ జిల్లాల టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ మంచిన ప్రమోద్ కుమార్ గౌడ్ లకు వరంగల్ హనుమ కొండ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అద్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లా డుతూ పదోన్నతి పొందిన వారు ఉద్యోగులకు ఉత్తమ మైన సేవలు అందిస్తూ, అధికారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. హనుమ కొండ జిల్లా టీఎన్జీలోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ప్రమోద్ కుమార్



మాట్లాడుతూ తాము పదోన్నతి పోందిన సందర్భంగా టీఎన్జీవోస్ నాయకులు పెద్ద ఎత్తున సన్మానం చేయడం సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకట రమణ మాట్లాడుతూ ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తూ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యమ్రంలో టిఎన్జీవోస్ వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శులు గాజె వేణుగోపాల్, బైరి సోమయ్య, కోశాధికారి పాలకుర్తి సదానందం, హన్మకొండ జిల్లా సహాధ్యక్షులు వేణుగోపాల్, కోశాధికారి రాజేష్, అసిస్టెంట్ డైరెక్టర్ యాదగిరి, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు శ్యామ్, కార్యదర్శులు వేముల వెంకటేశ్వర్లు, రాము నాయక్, కత్తి రమేష్, మోయిజ్, మెడికల్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజనీకాంత్, జిల్లా సంయుక్త కార్యదర్శి త్రివేణి, రాధిక, విద్యాసాగర్ రెడ్డి, సరిత, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, రవీందర్, రాజమౌళి, భరత్, శ్రీనివాస్, రాజేష్ ఖన్నా, రాంప్రసాద్, రమణ, నాగేశ్వరరావు, మల్లేశం, రియాజ్, హమీద్, అనూప్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి సీఎం కేసీఆర్

**ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్**

*హన్మకొండ,ప్రభాతవార్త*

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.లస్కర్ బజార్‌లోలోని బీసీ స్టడీ సర్కిల్ నందు బీసీ,మైనార్టీబంధు చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.బీసీ బంధు 250మంది లబ్దిదారులకు 80 మంది మైనార్టీ బంధు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి సర్కార్ పేదల పక్షపాతి అని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.గత ప్రభుత్వాలు ఏనాడు పేదల ప్రజల గురించి ఆలోచించిన పాపాన పోలేదని విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు.

**నాడు ఇక్కట్లు నేడు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు...**

ఉమ్మడి రాష్ట్రంలో పింఛన్ల కోసం ప్రజలు ఇక్కట్లు పడేవారని,కానీ పదేళ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో అర్హులకు నేరుగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని వివిరించారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో 200 ఉన్న పెన్షన్ నేడు తెలంగాణ రాష్ట్రంలో 2000 పెంచుకోవడం జరిగిందని అన్నారు .దివ్యాంగులకు, వితంతువులకు, బీడీ కార్మి కులకు చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు పెన్షన్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వ తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.బిజెపి కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రాలోనూ 2 000 పింఛన్ లేదని అన్నారు.కళ్యాణలక్ష్మిషాద్‌ముబారక్,దళితబంధు,బీసీ బంధు,మైనార్టీ బంధు అంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కుతుందని తెలిపారు.

**ఒకవైపు సంక్షేమ మరోవైపు అభివృద్ధి...**

తెలంగాణలో ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరోవైపు కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.వ్యవసాయ రంగంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం జరిగిం దన్నారు.రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్, వ్యవసాయ అధికారుల నియామకం ఇలా అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. తెలంగాణలో వెయ్యికి పైగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నారన్నారు.తెలంగాణ వచ్చాకే ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి జరిగిందని అన్నారు.వేల కోట్ల నిధులతో 9ఏండ్ల కాలంలో నగర వ్యాప్తంగా సిసి రోడ్లు డ్రైన్లు అనేక మౌలిక వసతుల కల్పన కృషి చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం లబ్దిదారులకు చెక్కులను అందించారు. మైనార్టీ ఈడి శ్రీనివాస్,సిఈడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.,






## మాల కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన కార్పోరేటర్

*ఖిలా వరంగల్ అక్టోబర్ 09 ప్రభాతవార్త:*



ఖిలా వరంగల్ మండలం మాము నూర్‌లో మాల కమ్యూ నిటీ హాల్ ను ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హాల్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అక్క పెల్లి స్పందన్ గౌడ్, కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి, కావటి సారయ్య, నీలకంటి వరుణ్, ఈద ప్రభాకర్, బొంపల్లి జయశంకర్, మాచర్ల కుమార్ స్వామి, విక్టోరియా రమేష్, రాజు, మాల కమిటీ వారు లింగమూర్తి, బిక్షపతి, సూరయ్య మన్నె ఓదేలు, రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోగిన ఎన్నికల నగర

*హన్మకొండ,ప్రభాతవార్త*




భారత ఎని న్నకల సంఘం ఐదు రాష్ట్రాలలో జరిగే ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేశారని ఎన్నికల సంఘం నియమవాళి వెంటనే అమల్లోకి వచ్చింది అని హన్మకొండ జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిపికేషన్ విడుదల అవుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు.నవంబర్ 3వ తేదీ నుండి నామినేషన్లను స్వీరించను న్నారన్నారు. నామినేషన్ల సీ ్వ కరణకు చివరి తేదీ నవంబర్ 10వ తేదీ అని 13న స్రూ ్కట్నీ నిర్వహిస్తారని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15,నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.నవంబర్ 3,2023 తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని,హన్మకొండ మీడియా సెంటర్ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల నియమా నిబంధనలు నేటి నుండే అమల్లోకి వచ్చాయన్నారు.జిల్లా ఎన్నికల అధికారి నియమ నిబంధనలు గురించి విస్తృత ప్రచారం చేయుటకు ఇంప్లిమెంటేషన్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు.హెల్ప్ లైన్ కోసం 1950 ఏర్పాటు చేశామన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో 55 ఉన్నట్లు పోలీసులు ఇంటెలిజెన్సీ వారి ఆధారంగా నిర్ధారించిన్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణకు పకడ్డందీ గా ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్ట్ర పేర్కొన్నారు.

## ఉపాది హామీ డబ్బులు రావడం లేదు

*నడికూడ,ప్రభాతవార్త:*

చేసిన ఉపాది హామీ పనులకు కూలీ డబ్బులు రావడం లేదని నడికూడ మండలంలోని ఉపాది కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత మూడు నెలల క్రితం ఉపాది హామీలో భాగంగా చెట్లు నాటగా ఇప్పటి వరకు వాటికి సంబందించి డబ్బులు ఖాతాలో పడలేదన్నారు.మళ్ళీ ఉపాది హామీ పనులు చేయమని ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పడంతో పనులు చేస్తున్నా మన్నారు. అధికారులు పట్టించుకొని ఉపాది పనుల కూలీ డబ్బులు వచ్చేలా చూడాలని వారు కోరుతున్నారు.

జనగామ వార్త



# నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



దేవరుప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త : మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సర్పంచ్, వైస్ ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్యపాలనలో 1988కాలం నాటి ఇరుకు గదులు, అరకొర సౌకర్యాలతో జీపీ భవనంతో సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడేవారని, తెలంగాణ ఏర్పడిన తరువాత పల్లెపాలనలో కీలక భూమిక పోషించే సచివాలయ భవనాలకు మహర్దశ వచినచందని, గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి అనే సంకల్పంతో పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ చొరవతో సింగరాజుపల్లి జీపీ ఆధునీకరణకు మంత్రి దయాకర్‌రావు సహకారంతో 20లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈనిధులతో విశాలమైన స్థలంలో మేజర్ జీపీ భవనంను నిర్మించినట్లు అందులో సర్పంచ్, కార్యదర్శితోపాటు సిబ్బందికోసం వేర్వేరు గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గొరిగెసంపత్‌కుమార్, కొండ చిన్నబుచ్చిరెడ్డి, మేకపోతుల నరసింహులు, జోగు సోమరాజు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామపెద్దలు, పార్టీల అధ్యక్షులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సీసీలు, సీఏలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవసంఘం కమ్యునిటి భవనానికి అదనపు నిధులు మంజూరు

పాలకుర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి పట్టణ యాదవసంగం కమ్యునిటి భవనానికి అదనంగా 10లక్షలు నిధులు మంజూరు కాగా, భవన నిర్మాణ పనులకు యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం కులపెద్ద గొల్ల సలేంద్ర సోమన్న, యాదవసంఘం నాయకులు కత్తుల యాకయ్య, బెల్లి యుగేంధర్, కత్తుల సోంమల్లు, కొంగరి ఐలోని, చిలువేరు సోమనర్సయ్య, కత్తుల యాకయ్య, కత్తుల కుమార్, సలేంద్ర శంకర్, కొంగరి రాజు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన పొలాపల్లి రంజిత్‌రెడ్డి

చిల్పూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త :



తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేసినట్లు చిల్పూర్ మండలం మాజీ మండల అధ్యక్షులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి తెలిపారు. సోమవారం తన జన్మదినం సందర్భంగా 25వ సారి రక్తదానం చేయడం జరిగిందని, అన్నిదానాల కన్నా రక్తదానం చాలా గొప్పదని, తాను ప్రతిసంవత్సరం జన్మదినం రోజున తప్పకుండా రక్తదానం చేస్తానని ఆయన వివరించారు.

## అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

జఫర్‌గడ్, అక్టోబరు 9 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, గాదెపాక సువర్ణ అయోధ్య అన్నారు. ఈసందర్భంగా మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల సంఘం కమ్యునిటి భవనంకోసం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సీడీఎఫ్ ఫండ్ ద్వారా రూ.10లక్షలతో మహిళ కమ్యునిటి హాల్‌కోసం పనిని శంకుస్థాపన చేయడం జరిగిందని అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సీడీఎఫ్ ఫండ్ ద్వారా ముస్లిం కులస్తులకు ఖబ్రస్తాన్ ప్రహరీకొరకు 4.99 పనులు అంతేగాకుండా గ్రామంలోని యాదవ సంఘం కమిటీ హాల్‌కోసం రూ.4.99లక్షలు, సీసీరోడ్డు కోసంరూ. 4.99లక్షలు, గ్రామంలోని పడమటి వాడ వైపు శ్మశాన వాటిక కోసం శంకుస్తాప చేపట్టడం జరిగిందన్నారు. ఉపసర్పంచ్ నాయిని నరేష్, మహ్మద్ అంకుష్, ఫరీద్‌ఖాన్, వహీద్, యాకూబ్, మంద రాజు, మామిండ్ల రాజు, శివరామ్, రమేష్, కేశవరెడ్డి, రాజిరెడినడ, రవీందర్, రాజు, ఎల్లయ్య, రవి, శ్రీధర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు కాంగ్రెస్ గ్యారంటీలు

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త :



టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ఆమె కుమారుడు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమాన్యుయల్ రాజు మండలంలోని రాఘవాపూర్, పాముసూరు గ్రామాల్లో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను గడపగడపకు ప్రచారం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మూడవ సారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రాన్ని కేసీఆర్ అమ్ముతారని, మన రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఇమాన్యుయల్ రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల సీనియర్ నాయకులు మార్క శ్రీనివాస్, పోలెపల్లి సంపత్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, బత్తిని రాజు, నాయకులు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్‌సీ నిధులనుంచి తాగునీటి బోరు మంజూరు

దేవరుప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త : మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం మంజూరు చేసిన స్టేట్ ఫైనాన్స కార్పోరేషన్ నిధుల నుంచి తాగునీటికోసం బోరు వేయుటకు నిధులు మంజూరు కాగా, కామారెడ్డి గూడెం బీరప్ప గుడివద్ద కొబ్బరికాయలు కొట్టి బోర్‌వెల్‌ను సర్పంచ్ బిల్ల అంజమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, ఉపసర్పంచ్ మరాఠి క్రిష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి, వార్డుసభ్యులు తాళ్లపల్లి యాదగిరి, ఎల్లబోయిన శోభ, జంప్న, సీనియర్ నాయకులు మరాఠి మల్లేశ్, కొండయ్య, రాములు, ఉప్పలయ్య, చింత ఉపేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్సీ కడియం రాక

రఘునాథపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి బీఆర్ఎస్ ఆతీనమయ సమ్మేళనంలో భాగంగా ఈనెల 10న మండలంలోని ఆయా గ్రామాలకు కడియం శ్రీహరి రానున్నట్లు రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారజోడు తెలిపారు. ఈసందర్భంగాఆయన మండలకేంద్రంలో సోమవారం మాట్లాడుతూ 9గంటలకు ఖిలాషాపురం, 10గంటలకు మండేలగూడెం, 11గంటలకు రామరాయనిగూడెం, 12గంటలకు మేకలగట్టు, 2.30గంటలకు జాఫర్‌గూడెం, 3.30గంటలకు అశ్వరావుపల్లి, 4.30గంటలకు వెల్ది గ్రామాలలో ఆత్మీయ సమావేశాలు ఉంటాయని అన్నారు. కావున మండలంలోని బీఆర్ఎస్‌నాయకులు ప్రజాప్రతినిధులు, మహిళలు బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## పంట తెగులు నివారణపై రైతులకు అవగాహన సదస్సు

తరిగొప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో నాగార్జున కంపెనీ తరుపున పంట తెగులు నివారణపై రైతు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా నాగార్జున ఎన్ఎసిఎల్ కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ మిరప పంటలో వచ్చు వివిధ రకాల రసం పీల్చు పురుగులైన తెల్లదోమ, పచ్చదోమ, తామర పురుగు, నల్లి వల్ల వచ్చు ఆకు కింద ముడుత వాతావరణ ఒత్తిడి తట్టుకొని పూత కాయ రాలకుండా ఉండేందుకు వివిధ రకాల నాగార్జున కంపెనీ రసాయనిక మందుల పిచికారి విధానాన్ని వివరించారు. వరిలో వచ్చు పామ్ పొడ తదితర తెగులు నిర్మూలన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ అవినాశ్‌రెడ్డి, టెరిటరి మేనేజర్ శ్యాంసుందర్, కంపెనీ స్టాఫ్ జి.సంపత్, జె.సంపత్, జంపన్న, రైతులు, సుంకరి రాజు, ఎంగలి మల్లేశం, గొలుసుల రాజు, చిలువేరు సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన చిల్పూర్ గుట్టచైర్మన్

చిల్పూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం చిల్పూర్ గుట్ట ఆలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సోమవారం హైదరాబాద్‌లో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్‌గా ప్రకటించడం పట్ల ఎమ్మెల్యేను హైదరాబాద్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల బహూకరణ

స్టేషన్‌ఘనపూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త :



మండలంలోని రాఘవాపురం గ్రామంలోని రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మీ భోజనం తినే సమయంలో గర్భిణీలు, బాలింతలు కుర్చీలు లేక ఇబ్బందులు పడుతు నేలపై కూర్చొని తినేవారు. కుర్చీలు ఇప్పించాలని మాజీ వార్డుసభ్యుడైన బట్టమేకల రాజును అంగన్‌వాడీ టీచర్ అనసూయ ఇటీవల కోరడంతో స్పందించిన రాజు సోమవారం ఐదుకుర్చీలు అందచేశారు. ఇందుకు అంగన్‌వాడీ టీచర్, గర్భిణీలు, బాలింతలు రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఒకటవ అంగన్‌వాడీ కేంద్రానికికూడా త్వరలోకుర్చీలు అందచేస్తానని రాజు తెలియచేశారు.

## ఉన్నత పదవులు ఉన్న వ్యత్యాసాలు తప్పడం లేదు...అరెస్టుపై ఉత్కంఠ

ఎల్కతుర్తి,ప్రభాతవార్త

ఆరెపల్లి గ్రామ సర్పంచ్ భూర్గుల రామారావు గ్రామానికి మొట్టమొదటి సర్పంచ్ ప్రథమ పౌరుడిగా అభివర్ణించ వచ్చు,ఆరెపల్లి గ్రామానికి ఏక్రగీవంగా ఎన్నికైన వ్యక్తిగా కాకుండా ప్రస్తుతం మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా పని చేస్తున్నారు.ప్రజలతో ఇటు బిఆర్ఎస్ పార్టీలో మంచి నాయకత్వ లక్షణాలు కనిపిస్తాయి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారు.సీఎం కేసీఆర్,కేటీఆర్ సభలకు స్వ ంత ఖర్చులతో ఓటర్లను తర్లించి తెలంగాణ పార్టీకి సేవలు అందించారు.పార్టీలో మంచి చలాకీగా ఉండే వ్యక్తి స్వంత పార్టీ కేటీఆర్‌కు సభలకు ఆటంకం చేశారన్న అనుమానంతో ఈ మధ్య ఇ ంటలిజెన్స్ రిపోర్టులో రామారావు కాంగ్రెస్ పార్టీలకు సపోర్టు చేస్తున్నారన్న ఫేక్ సమాచారంతో సోమవారం ఉదయం స్తానిక పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై మండల ప్రజలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు అవాక్కయ్యారు.రామారావును అరెస్టు చేయ్యాలని లేదు చేయవల్సి వచ్చిందని పై అధికారులు ఆలోచన మేరకు నడుసుకోవడం తప్పడం లేదని మళ్లీ వెంటనే విడిసి పెట్టినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నాపై తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని సొంత పార్టీలో ఉండి ఇతర పార్టీలకు సపోర్టు చేయడం అప్పుడు ఆరోపణలు అనా న్నరు.ప్రస్తుత సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా వ్యవరిస్తూ ఉన్న క్రమంలో అందరి సర్పంచ్‌లతో కలిసి ఉండటం నాకు అలవాటని ఇంటలిజెన్స్ రిపోర్టు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఏది ఏమైనా బిఆర్ఎస్ పార్టీకే కట్టుబడి ఉంటానని అందరి సర్పంచ్‌లతో కలిసి ఉంటున్నా కాబట్టి తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపారు.

## రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా హింగె భాస్కర్‌రావు

ఎల్కతుర్తి,ప్రభాతవార్త

సూరారం గ్రామానికి చెందిన ఆరె సంఘం సీనియర్ నాయకులు హింగె భాస్కర్‌రావును జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్య క్షులు పాకాల శ్రీధర్‌రావు అన్నారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిషా ్కరానికి కృషి చేస్తానని అన్నారు. నన్ను నియమించిన పాకాల శ్రీధర్‌రావు,వరికెల కిషన్‌రావులకు కృతజ్ఞ తలు తెలిపారు.కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు,బిసి సంఘం మండల అధ్యక్షులు పిరోజి ఆరేపల్లి ఉపసర్పంచ్ రమా సమ్మయ్య పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్ అవివేకం

**-కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ**

చిట్యాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త



యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్ అవివేకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎన్నికలకు ముందు హడావిడిగా అభివృద్ధి కార్యక్రమాల పేరుతో శంకుస్థాపన చేసిన పనులన్నింటిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు, గృహలక్ష్మీ పథకాలను అర్హులకు ఇవ్వకుండా కార్యకర్తలకే ఇచ్చారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణ రావు గెలుపు ఖాయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. ఇందుకోసం నాయకులు, కార్యకర్తలు శక్తి వంచనా లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు చిలుముల రాజమౌళి, ప్రభాకర్, బోజం వేణు, అల్లకొండ కుమార్, చరణ్, మహేందర్, కిషోర్, తోట రంజిత్, ఫృధ్వీ, కుమారస్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు..

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**

మొగుళ్లపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ఆరు గ్యారంటీల భయం పట్టుకుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జీఎస్సార్ మాట్లాడుతూ..ప్రజాశ్రేయస్సు ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, రాబోయే అన్ని ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాగ్రెస్ పార్టీయేనని, అందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో రాష్ట్రంలో పేదలు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుకు యువత కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ మండ రవి, తక్కలపల్లి రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

ఎల్కతుర్తి,ప్రభాతవార్త



గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జూపాక సదానందం అధ్వర్యంలో యువకులు బిఆర్ఎస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే సతీష్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు చేయడం పట్ల ఆకర్షితులమయ్యామని వారు తెలిపారు.కార్యక్రమంలో సర ్పంచ్ మాసిపెద్ది భాస్కర్‌రావు,ఉప సర్పంచ్ శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు రవి,మండల నాయకులు జడ్సన్,ఉండగ చేరిన వారిలో మారేపల్లి రాములు, తిరుపతి,సురేందర్,పవన్,పోగుల రమేష్,పోగుల చిరంజీవి, ఎల్తురి వేణు,మేకల రాజు, జూపాక అరవింద,కొయ్యాడ వెంకటస్వామితో పాటు 50మంది ఉన్నారు.

# పాలకుర్తి వార్త

## జీపీ సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముట్టడి

పాలకుర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :



జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయాన్ని జీపీ కార్మికులు సోమవారం ముట్టడించారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పాల్గొని మాట్లాడుతూ సమ్మె సందర్భంగా సమ్మె విరమిస్తే డిమాండ్లు పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి రోజులు గడచినా జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించలేదన్నారు. జీపీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కుక్కల సోమన్న, ధరావత్ శ్రీను, కుమార్, బాలు, పోగు అయోధ్య, సుశీల, రాములు, రమేష్, పరంజ్యోతి, కృష్ణచారి, సంతోష్, నాగరాజు, నరేష్,యాకన్న, అరుణ, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం, బీఆర్ఎస్‌ల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

పాలకుర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :



మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నాయకులు అందరిని కాపాడుకుంటానని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికునివలె పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, అనుముల మహేందర్, బెల్లి దేవేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ నోడల్ అధికారిగా కొమురయ్య

స్టేషన్‌ఘనపూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త :



స్టేషన్ ఘనపూర్ మండల విద్యాశాఖ నోడల్ అధికారిగా మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లైన జి.కొము రయ్య నియమితులయ్యారు. ఈ మేరకు నూతన బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు కొమురయ్యను మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఆర్‌సి సిబ్బంది ఆధ్వరయంలో సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది తిరుపతి, గిరి, లవన్, జ్యోతి, శ్రీలత, రామతులసి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సమర శంఖం...సకల జనుల హితం

**భూపాలపల్లి జిల్లాలో సమర శంఖారావాన్ని పూరించిన కేటీఆర్**

**కేటీఆర్ సభకు తరలివచ్చిన అశేషజనం**

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. సుభాస్‌కాలనీ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ఎన్నికల సంఖారావంను పూరించారు. సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన క్రమంలో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చాయి. ఈ క్రమంలో మంత్రి,



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అయిన కేటీఆర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం సమరశంఖం పూరించారు. నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు. బిఆర్ఎస్ అనుబంద సంఘాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున తరలిరాగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు చెందిన నాయకులు వాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్లు గులాబి మయం అయ్యాయి. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌సి మదుసూదనాచారి నా గెలుపును మీ భుజస్కందాలపై వేసుకోని గెలిపిస్తారని ఆశీస్తున్నామని అన్నారు. మీ సహాయ సహకారాలు తప్పకుండా ఉండాలని, భూపాలపల్లి గెలుపు తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలకు మలుపు కావాలని అన్నారు. ఈ భూపాలపల్లి నియోజక వర్గం తెలంగాణ రాష్ట్రంలో స్ఫూర్తి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వెల్లడించారు. ఆనాడు మహాభారతంలో శ్రీకృష్ణపరమాత్ముడు ఏం చెప్పాడంటే ధర్మయుద్ధం జరగబోతుందని, అర్జునుడు పూరించు శంఖరావం అని రామన్న పూరించేది విజయశంఖారావమని ఎంఎల్ఎ గండ్ర వ్యాఖ్యానించారు.

## ముందస్తు అరెస్ట్‌ల పట్ల ఖండన

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*



కాంగ్రేస్ నాయకులు ముందస్తు అరెస్ట్‌లను పట్ల టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తీవ్రంగా ఖండించారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ భూపాలపల్లి పర్యటన సందర్భంగా ముందస్తుగా కాంగ్రేస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలను అర్ధరాత్రి ఎక్కడికక్కడే అరెస్ట్ చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో నియంతపాలన సాగుతుందని, అర్ధరాత్రి అరెస్ట్ చేసిన వారిని వివిధ స్టేషన్‌లలో నిర్భందించటం సరికాదన్నారు. పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను బేషరుతుగా విడుదల చేయాలని గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు.

**నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు** :గణపురం పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు బట్టు కర్ణాకర్, అంబాల శ్రీనివాస్, సురేష్, మామిడి శ్రీకాంత్, ఆంజనేయులు, బడితెల ప్రసాద్, ప్రశాంత్, సీపీఐ మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్, పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ , సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ఏఎన్ఎంలు కృష్ణవేణి, స్వరూప, సౌజన్యకుమారి, మంగతయారు ఉన్నారు.

## ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*



కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు మద్యాహ్నం 12 గంటలకు పత్రికా సమావేశం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, ఇప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమలులోకి వస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లా అధికారులు అవగాహన పెంచుకోవాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాలని, ఏ అభ్యర్థికి మద్దతు తెలపటానికి వీలులేదని, ఎన్నికల విధులు నిర్వహించే క్రమంలో ప్రభుత్వ అధికారిక వాహనాలను ఉపయోగించుకోవాలని, ప్రవేట్ వాహనాలను వినియోగించరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలో ఉన్న ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటలను వెంటనే తొలగించాలని, నూతన శంకుస్థాపనలు చేయవద్దని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని వెంటనే కట్టుదిట్టంగా చేపట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పరిధిలో నూతన మంజూరు, నూతన శంకుస్థాపనలు పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాల, ఆసుపత్రి, ప్రభుత్వ భవనాల్లో, గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన హోర్డింగ్‌లు నాయకులు పోటోలు, వాల్‌రైటింగ్‌లను 24 గంటలలోపు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు సిబ్బంది ఏపార్టీకి సంబందించిన సందేశాలు ఫార్వర్డ్ చేయవద్దని తెలిపారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రకటనలకు సైతం అనుమతి తీసుకోవాలని, 72 గంటల్లో ప్రవేట్ స్థలాల్లో ఉన్న రాజకీయ పార్టీలకు సంబందించిన హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశించారు.

## సర్దార్ పాపన్న విగ్రహంను ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్

*భూపాలపల్లిరూరల్, అక్టోబర్09, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో సోమవారం బహుజన చక్రవర్తి, శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహంను తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అద్యక్షుడు పల్లె లక్ష్మన్‌రావు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గడ్డం కళ్యాణ్‌గౌడ్, నోముల సిద్దూగౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గట్టు రమేష్‌గౌడ్, నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్, తీగల లక్ష్మణ్‌గౌడ్, జనగాం వెంకటేశ్వర్‌గౌడ్, గోడిశాల సూరజ్‌గౌడ్, శ్రీపతి ప్రభాకర్‌గౌడ్, గోపిగౌడ్, మంద శాంగౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్, సిర్రా వెంకటస్వామి గౌడ్ పాల్గొన్నారు.



## సర్దార్ పాపన్న విగ్రహ ఆవిష్కరణకు బయల్దేరిన గౌడన్నలు

*గణపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సర్దార్ పాపన్న విగ్రహవిష్కరణ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్న సందర్భంగా మండలంలోని గౌడన్నలు పార్టీలకు అతీతంగా భూపాలపల్లికి బయలుదేరారు. ప్రతి ఒక్కరూ తన కులవృత్తిలో భాగంగా మోకు, ముత్తాడు ధరించి సర్దార్ పాపన్న విగ్రహవిష్కరణకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బత్తిని శంకర్ గౌడ్, సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య గౌడ్, మోటపోతుల చందర్ గౌడ్, ఆరెల్లి శంకర్ గౌడ్, మార్క కుమార్, మార్క మొగిలి, బూర రాజగోపాల్, గుర్రం సురేష్, మాదాసు అర్జున్, పెరుమాండ్ల కుమారస్వామి, బోల్లపెల్లి సురేష్, ఆకుల రాజు, పరమేష్, ఉయ్యాల భిక్షపతి తదితరులు వెళ్లారు.

## కేటీఆర్ సభకు తరలి వెళ్లిన యూత్ నాయకులు

*గణపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు పర్యటన సందర్భంగా మండల అధ్యక్షుడు పొలసాని లక్ష్మీనరసింహ రావు ఆదేశాల మేరకు మండలంలోని యూత్ నాయకులు పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపు కోసం యూత్ ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. మార్క సాయి గౌడ్, దివి వంశీ నాయకుడు, మాల నగేష్, వాజిత్, సాయిరాం, రత్నం ప్రవీణ్, రియాజ్, ఆదిల్, సమీర్, అభి, రాజా, రాజేష్, సోను, గౌతమ్, మల్లేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యాన్ని ఎదరించే బిఎంఎస్‌ను ఆదరించండి

**కేటికే 1వ గని మీటింగ్‌లో కీర్తిరెడ్డి**

*భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త*

రాజకీయ జోక్యాన్ని ఎదిరించే బిఎంఎస్‌ను కార్మికులు ఆదరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో సోమవారం సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఫిట్ కార్యదర్శి ఓరం లక్ష్మణ్ అద్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో అధికార పార్టీ రాజకీయ జోక్యంతో తల్లి సింగరేణి సంస్థను అమ్మటానికి సిద్దపడిందని, ఇది చేతగాని యాజమాన్యం వల్ల కార్మికుల ఓట్లతో గెలిచిన టీబీజీకేఎస్ యూనియన్ అధికారుల వద్ద పైరవీ సంఘంగా మారిందని అన్నారు. గుర్తింపు సంఘం విధానాల మూలంగా సింగరేణి కార్మికుల ఆత్మగౌరవం దెబ్బతిందని, స్వరాష్ట్ర పాలనలో సింగరేణికి



ఆర్థిక కష్టాలు వచ్చాయని, సింగరేణి సంస్థకు తెలంగాణ ప్రభుత్వం 24,750 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఏరియర్స్ ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించటం లేదని, కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి భూగర్భం నుండి బొగ్గు వెలికి తీసి దేశానికి వెలుగులను ఇస్తుండగా సింగరేణి సంస్థకు ప్రతి ఏటా రాయల్టీ రూపంలో 14 వేల కోట్లను చెల్లిస్తుందని అన్నారు. 11వ వేతన ఒప్పందం 23 నెలల ఏరియర్స్‌ను తెలంగాణ ప్రభుత్వ ఖజానా నుండి ఇచ్చినట్లు ఎంఎల్‌సి కవిత ప్రకటించటం దురదృష్టకరమన్నారు. 11వ వేతన ఒప్పందం విషయంలో 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్, 25 శాతం అలవెన్సుల పెరుగుదల బీఎంఎస్ నాయకుల పోరాట ఫలితం అన్నారు. బొగ్గు గనుల ప్రవేటీకరణ విషయంలో స్పష్టత లేని కవిత సింగరేణి ఓపెన్‌కాస్టులలో బొగ్గు ఉత్పత్తిని కాంట్రాక్టర్‌లకు అప్పగించి, పర్మినెంట్ కార్మికుల ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్న విషయం కనబడటం లేదా అని ప్రశ్నించారు. బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, బ్రాంచీ కార్యదర్శులు వెలబోయిన సుజేందర్, రాసకట్ల నర్సింగరావు, అల్లం శ్రీనివాస్, భాస్కర్, లక్‌పతి, సుజేందర్, ఈర్ల సదానందం, రంగనాయకులు జనార్ధన్, మల్లారెడ్డి, తాండ్ర మొగిలి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి మడత..

- రసవత్తరంగా మారనున్న రాజకీయం
-మడత చేరికతో భారాసకు మరింత బలం
-అసమ్మతి రాజుకుంటున్న వేళ..
చర్చనీయాంశంగా మడత చేరిక



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందులో రాజకీయాలు రసవత్త రంగా మారుతున్నాయనే చెప్పొచ్చు. అధికార భారసపార్టీలో ఒక వైపు అసమ్మతి తారాస్థాయికి చేరుతున్న వేళ మరో వైపు మడత వెంకట్ గౌడ్ ఎవరూ ఊహించని విధంగా భారస తీర్ధం పుచ్చుకోవడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారిం దనే చెప్పొచ్చు. గడిచిన మున్సిపల్ ఎన్నికల్లో భారసకు వ్యతిరేకంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన మడత వెంకట్ గౌడ్ అనంతరం పార్టీ నుంచి సస్పెండ్ అవ్వడం తెలిసిన విషయమే. ఇటీవలే మళ్లీ రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజ ల్లో తలలో నాలుకగా మారి తన బ్రాండ్ ఇమే జ్‌ను నిలబెట్టుకునేందుకు అనేక ప్రయత్నాలను చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో తన దారి ఎటు అని అం దరూ ఆలోచిస్తున్న తరుణంలో ఎవ్వరికి అందని రీతిలో మడత ఏకంగా కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరడం చెప్పుకోదగ్గ విషయం. గడిచిన రెండు దశాబ్దాలుగా ఇల్లెందు పట్టణ ప్రజలకు ముఖ్యంగా యువతకు సుపరిచితుడిగా ఉన్న వెంకట్ గౌడ్ ఒక దఫా వైస్ ఛైర్మెన్‌గా, భార్య మడత రమావెంకట్ గౌడ్ ఛైర్మన్‌గా చేశారు. ఈ నేపథ్యంలో తిరిగి వెంకట్ గౌడ్ భారసలో చేరడంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరింత బలం చేకూరనుందనే చెప్పొచ్చు. ఇప్పటికే పురపాలకంలోని అనేక వార్డుల్లో మడత అనుచరులు అభిమానులు గడిచిన రెండునెల లుగా ఆయన చేస్తున్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న విషయం తెలిసిందే. కేవలం పట్టణంలోనే కాకుండా నియోజకవర్గం వ్యాప్తంగా మడతకు అనుచరవర్గం ఉందనే చెప్పొచ్చు.

-చర్చనీయాంశంగా మడత చేరిక..

ఒక వైపు ఇల్లెందులో భారస అభ్యర్తిని మార్చాలంటూ అసమ్మతి గళం బలంగా వినిపిస్తున్న తరుణంలో మడత వెంకట్‌గౌడ్ లాంటి క్యాడర్ ఉన్న వ్యక్తి పార్టీలో చేరడంతో పట్టణంలోనే కాదు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆదివారం సైతం హరిప్రియకు భీ ఫాం ఇవ్వద్దంటూ అధిష్టానానికి గట్టిగానే సంకేతాలు పంపించడం మరో వైపు ఈ నెల 15వ తేదీన రాష్ట్రంలోని బీఆర్ఎస్ అభ్య ర్ధులతో కేసీఆర్ సమావేశం ఏర్పాటు చేయనుం డటం ఆరోజే భీఫాం ఇస్తుండటంతో మడత చేరిక తో అసమ్మతి గళాన్ని పరిగణిస్తారా లేక పక్కన పెడతారే అనే విషయం తెలియాల్సి ఉంది.

-పక్కా హామీతోనేనా చేరికనా.

ఇప్పటికే పురపాలకంలో సైతం అసమ్మతి సెగ ఉన్న విషయం తెలిసిందే.. మరో వైపు హరిప్రియ అసమ్మతి వర్గానికి సంబందించి పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు కీలక భూమిక పోషిస్తున్న నేపథ్యంలో జనవరిలో అవిశ్వాసం పెట్టి వెంకట్‌గౌడ్‌కు అవకాశం ఇస్తారనే హామీ ఇచ్చినట్లు పట్టణంలో తీవ్ర ప్రచారం జరుగుతుంది. అధిష్టానం చెప్పినప్పటికీ వినకుండా భారస అభ్యర్థికి వ్యతిరేకంగా కార్యక లాపాలు సాగిస్తున్న తరుణంలో వెంకట్‌గౌడ్ పక్కా హామీతోనే గులాభీ కండువాకకప్పుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## హరిప్రియకు టికేట్ ఇవ్వద్దు :గిరిజన సంఘం

ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్08, ప్రబాతవార్త:

నమ్మి ఓట్లు వెసి గెలిపించన మా గిరిజనులనే మోసం చేస్తు ఇబ్బందులు పెట్టిన ఎమ్మెల్యే హరిప్రియకు బీఫామ్ ఇవ్వదంటు గిరిజన సంఘం నాయకులు బిఆర్ఎస్ అధిష్టానాన్ని,ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారుపాల్గొని మాట్లాడుతూ,సునాయసంగ గెలిచే ఈ ఇల్లందు సీటును ఎమ్మెల్యే,అమె భర్త సర్వనాశనం చేశారన్నారు.ఎమ్మెల్యే భర్త ఒంటెద్దు పోకడలతో పార్టీనాయకులు దూరమయ్యారన్నారు.అయనకు ఉన్న ఆర్థిదాహంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు కమీషనుల కోసం అమ్ముకుంటున్నరన్నారు.నియోజవర్గంలో ఉన్న ఓటర్లతో ఎస్టీ లంబాడీల ఓట్లు 60,కోయా సామాజీకి వర్గం 40వేలు,ఇతర కులాలకు దాదాపు లక్ష ఓట్లకు పైగాఉన్నాయన్నారు. దీని దృష్ట్య హరిప్రియకు కాకుండా మరే ఇతర లంబాడీ వర్గానికి చెందిన వ్యక్తి బిఫామ్ ఇస్తే తమా గెలిపించుకుంటామని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ విషయమై అనేక మంది అధిష్టాం దృష్టికి తీసుకోనివెళ్ళంటం జరిగిందన్నా రు.త్వరలో నియోజకవర్గంలోని అసమ్మతి వాదులందరుప్రగతి భవనం వద్దకు వెళ్ళి ఇక్కడి పరిస్థితిని వివరించ నున్నట్లు తెలిపారు.స్ధానిక ప్రజల అభిప్రాయానిక వ్యతిరేకంగ నిర్ణయం తీసుకుంటే భారీ మూల్యంతప్ప దన్నారు.ఈ సమావవేశంలో మాలోత్ శివానాయక్, రవినాయక్, వీరన్న, కిషన్, గోవింద్, శ్రీను,రాంతేజానాయక్,క్రిష్ణ,వీరు,నర్సిం౧౧ పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగం సాదించడం అభినందనీయం



కురవి, అక్టోబర్09, ప్రభాతవార్త

పోలీస్ నియామకాలలో కురవి గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు కృషి, పట్టుదలతో ఉద్యోగాలు సాదించడం అభినందనీయమని వీరు స్ఫూర్తితో యువత ఉద్యోగాల సాధనకై కృషిచేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఇటీవల పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన వారితో పాటు కోచ్ కరణం సిందువర్మను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో అకాడమిని స్థాపించి క్రమశిక్షణతో కూడిన మంచి తర్ఫీదును అందించి ఆర్మీలో దాదాపు 30మంది ఎన్నిక కావడం, పోలీస్ ఉద్యోగాలలో గతంలో 5, ఇప్పుడు 10మంది ఎంపిక కావడానికి ఆహర్నిశలు కృషిచేసిన కరణం సింధువర్మ అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలి



కురవి, అక్టోబర్09, ప్రభాతవార్త

ఆశావర్కర్లకు కనీస వేతనంగా రూ.18వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్‌టియుకు చెందిన 77మంది ఆశా కార్యకర్తలు సిఐటియులో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ.. గత నెల 25 నుండి రాష్ట్రంలో ఆశావర్కర్‌లు సమ్మెలో పోరాడుతుంటే రాష్ట్రప్రభుత్వం కనీసం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొతుగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం



కురవి, అక్టోబర్09, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాద్యమని సొసైటి ఛైర్మన్ దొడ్డ గోవర్ధన్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు అన్నారు. సోమవారం మండలంలోని చీమలతండా శివారు భాంగ్యతండాలో ఎమ్మెల్యే సహకారంతో ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.5లక్షల నిధులతో సిసిరోడ్డు పనులను ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య మంగిలాల్, గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్, ఉపసర్పంచ్ వెంకన్న, సాలమ్మ, చింగ్యనాయక్, చింగా, సుందర్, రవి పాల్గొన్నారు.

---

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం



మరిపెడ, అక్టోబర్09, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మున్సిపాలిటికేంద్రంలో సుమారు 25కోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి రెడ్యానాయక్ ఎనలేని కృషిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతి తండాకు, గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సింధూరకుమారి, ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, వైస్‌చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజి ఎంపిపి వెంకన్న, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల వేతనాలు దేశానికే ఆదర్శం



మరిపెడ, అక్టోబర్09, ప్రభాతవార్త

ప్రధాని మోడి సొంత రాష్ట్రం గుజరాత్ కంటే తెలంగాణలో అంగన్వాడి ల కు రెండు రెట్లు అధికంగా వేతనాలు చెల్లిస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం ఆయన సమక్షంలో సిఐటియు నుండి తెలంగాణ యూనియన్‌లు పలువురు అంగన్వాడి టీచర్లు చేశారు. దేశంలో బిజెపి, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో లేని వేతనాలను సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అంగన్వాడిలకు ఇస్తూ శ్రమకు తగిన ఫలితాన్ని ఇస్తున్నారన్నారు. బిజెపి పాలిత ప్రాంతంలో వేతనాలు ఎందుకు పెచడం లేదో మొదట ఆ పార్టీని నిలదీయాలన్నారు. మహిళ సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, గుగులోతు వెంకన్న, కార్మిక సంఘాల నాయకులు, కౌన్సిలర్ పరశురాములు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నేరం



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్09, ప్రభాతవార్త

బాల్య వివాహాల చట్టరిత్య నేరం అని ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసుంధర అన్నారు. కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని సోమవారం స్థానిక వికాస్ విద్యాసంస్థల అధినేత బిక్కి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాలను ఎవరు ప్రొత్సహించోద్దని అటువంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం శిక్ష తప్పదన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన పిల్లల బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని చదువుకునే వయసులో పెళ్లిలు చేయెద్దన్నారు. అనంతరం ఫోక్సోయాక్ట్ 2012, చైల్డ్ లేబర్ యాక్ట్1986గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు శ్రీలత, సుమలత, మొబిలైజర్ హిమబిందు, చిత్తారి సోమన్న, రమేష్, సఖి టీం, కళాశాల అద్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

నెల్లికుదురు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సోమవారం శంకుస్థాపనలు చేశారు. శంకుస్థాపనల కార్యక్రమాల్లో బాగంగా మండలంలోని బ్రహ్మణకొత్తపెల్లి, నెల్లికుదురు మండల కేంద్రం, పార్వతమ్మగూడెం, రావిరాల, బంజర, చెట్లముప్పారం నుండి లక్ష్మీపురం, రాజ్యాతండలలో సుమారు రూ.9కోట్ల విలువైన పనులను ఎలక్షన్ కోడ్ వస్తుందనే అలోచన మేరకు అభివృద్ధి పనులు ఆగిపోకుండా ఉండాలనే లక్ష్యంతో హుటాహుటినా స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి సుడిగాలి శంకుస్థాపనలు చేశారు. పనులు వేగవంతం



చేయాలని సంబందిత పనుల గుత్తెదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి, మునిగలవీడు రైతుబందు కన్వీనర్ శ్రీశైలం,స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటిసి వెన్నాకుల వాణి శ్రీనివాస్,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జంగ వంశీ, నాయకులు రామచంద్రు, మట్ట సురేష్‌రెడ్డి, అశ్వీన్,వెన్నం సుధాకర్,కందగట్ల వెంకటేష్, శ్రీనివాస్, గుగులోతు సంతోష్‌లతో పాటు అయా గ్రామాల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అన్నంపెట్టిన మహానీయుడు ఆచార్య ఎంఎస్.స్వామినాథన్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 9 ప్రభాతవార్త :



ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశం ఈరోజు కడుపునిండా తినగలుగుతున్నదంటే దానివెనుకాల ప్రొఫెసర్ స్వామినాథన్ అసాధారణ కృష, అనన్య సామాన్య సేవాగునం ఉన్నదని, భారతదేశ హరిత విప్లవ పితామహుడు అని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీకి చెందిన అంతర్జాతీయ అధ్యక్షులు యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్, అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ అన్నారు. సోమవారం అర్థశాస్త్ర విభాగంలో జరిగిన ప్రొఫెసర్ ఎంఎస్.స్వామినాథన్ సంతాపసభకు వరల్డ్‌పీస్ సంస్థ వ్యవస్థాపకులు సిరాజుద్దీన్ హాజరై మాట్లాడారు. ఆహార రంగంలో ప్రపంచమే రుణపడి ఉన్న ఇంతటి మహనీయుడికి 2017లో తమసంస్థ భారత్ శాంతిదూత్ అవార్డును ప్రధానం చేసుకోవడం గొప్ప సంతృప్తిని కలిగిస్తున్నదని అన్నారు. ప్రముఖ సామాజిక వేత్త, సంస్థ సభ్యులు మండవ పరుశరాములు విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులకు స్వామినాథన్ జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులతోపాటు డా.సత్యనారాయణ, డా.విద్యాసాగర్, డా.సాంబశివరావు, డా.రాజేష్ పాల్గొన్నారు.

## విపక్షాలను అరెస్టు చేసిన పోలీసులు

పరకాల,ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గ కేంద్రంలో కేటీఆర్ పర్యటనను పురస్కరించుకుని ముందస్తుగా సోమవారం విపక్షాలకు చెందిన నేతలను పోలీసులు అరెస్టు చేశారు.అందులో బిజెపి బందు పిలుపు నివ్వడంతో ముందుస్తుగా దీనిని ఆసరాగా తీసుకుని బిజెపి,కాంగ్రెస్,టి వైసీపి,బిఎస్పి నేతనుల అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్బంగా వారుమాట్లాడుతూ పోలీసు స్టేషన్‌లో నిర్బందించడం బిఆర్ఎస్ పాలనకు చమరగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని నాయకులు హెచ్చరించారు.

**కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నేతలు...**

పరకాలను అమరవీరుల జిల్లా చేయాలని పరకాల ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు కేటీఆర్ పర్యటనకు నిరసగా బిజెపి సోమవారం రోజు బంద్ ప్రకటించారు.పరకాల లో స్వచ్ఛందంగా వ్యాపార,వాణిజ్య సంస్దలు పాల్గొనా న్నయి.ఈ సందర్బంగా పరకాల బిజెపి పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పరకాల బంద్‌కు సహకరించిన వాణిజ య,వ్యాపారాల యజమానులకు పరకాల బిజెపి పార్టీ తరుపున పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు.



## పరకాల రాజకీయంలో చలనం

**కోడ్ పర్యవసానం**

**అభ్యర్థులను ప్రకటించని పార్టీలో అంతర్మధనం**

పరకాల,ప్రభాతవార్త

పరకాల సెగ్మెంట్‌లో రాజకీయ పార్టీలో ఒక్కసారిగా చలనం వచ్చింది.ఎన్నికల కోడ్ ప్రకటించడంతో విపక్షాల అభ్యర్థుల ఎంపికలె సందిగ్ద పరిస్థితులతో సతమతమవు తున్నారు.బిఆర్ఎస్ ముందస్తుగానే సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ఖరారు చేసింది.కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గ ఇంచార్జీగా ఇనగాల వెంకట్రామిరెడ్డితో పాటు కొండా మురళి పరకాల స్థానాన్ని కోరుతున్నారు.ఇదిలా ఉండగా మాజీ మావోయిస్టు నేత గాజర్ల ఆశోక్ పేరు కూడా తెరమీదకి రావడం గమనార్హం.అలాగే బిజెపిలో కూడా బిసీ వర్గీయులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన గురుకుల విద్యార్థి

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:

ఎస్‌జిఎఫ్ఐ ఉమ్మడి వంగరల్ జిల్లాలో ఈనెల 8న జరిగినటువంటి క్రీడా పోటీలలో ఖోఖో అండర్ 17 విభాగంలో పదవతరగతి విద్యార్థి ఎస్. భీమయ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ టి. వెంకటేశ్వర రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13, 14వ తేదీలలో వనపర్తి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు తమ పాఠశాల విద్యార్థి ఎస్. భీమయ్య ఎంపికై క్రీడలో పాల్గొంటున్నట్టు ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థి భీమయ్య రాష్ట్ర స్థాయి క్రీడలకు పట్ల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బృంధం, పీడీ శ్రీనులు అబినందించారు.

## దళార్లులను నమ్మి మోసపోవద్దు : బ్యాంకు మేనేజర్

ములకలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

ఖాతాదారులు, రైతులు బ్యాంకులకు వచ్చేసమయంలో, రుణాలు పొందే సమయంలో, డబ్బులు విత్‌డ్రా చేసుకునే సమయంలో దళారులను నమ్మి పోసపోవద్దని ములకలపల్లి ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ బానోతు రాజేంద్రనాయక్ సూచించారు. సోమవారం బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల్లో కొందరు దళాలరు ప్రమేయంతో రైతులకు రుణాలు ఇస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఈ మేరకు ఆయన ఆ ఆరోపణలను ఖండించారు. రైతులు,ఖాతాదారులు రుణాలు పొందే సమయంలో బ్యాంకు వద్ద మాకు తెలియకుండానే దళారులు పొంచి ఉంటారని, వారు అమాయక రైతులను, ఖాతాదారులను మోసం చేసేందుకు రుణాలు ఇప్పిస్తామని, మేము అధికారులతో మాట్లాడతామని నమ్మించి మోసం చేస్తారని, అలాంటి వారిని నమ్మకుండా నేరుగా మేనేజర్‌ను కానీ, బ్యాంకు సిబ్బందిని కానీ సంప్రదించాలని తెలిపారు. దళారులు ఉన్నట్లు మా దృష్టికి వస్తే వారిపై పోలీసుకేసులు పెడతామని హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై సమావేశం

ములకలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :

ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల తేదీ ప్రకటించడంతో అధికారులు అలెర్ట్ అయ్యారు. ఇందులో భాగంగా సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల నోడల్ అధికారి రామం మండలంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండలంలో ఎన్నికల బూత్‌లలో సౌకర్యాలపై ఆరాతీశారు. తహశీల్దార్ పుల్లారావు, ఆర్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## దళితులందరకి దళితబంధు అందచేయాలి

నెల్లికుదురు, అక్టోబర్ 9, ప్రభాతవార్త



అర్హులైన దళితులందరకి తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న దళితబందు పథకాన్ని అందచేయాలని మండల కేంద్రానికి చెందిన దళితులు సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ.... ప్రభుత్వం అందచేస్తున్న దళితబందులో అసలైన అర్హులకు దళితబందు పథకం అందడం లేదన్నారు.దళితుల్లో ఉన్నవారికి మాత్రమే దళితబందు ఇస్తుండటంతో పేద దళితులు పేదలుగానే ఉండిపోవాల్సి వస్తుందన్నారు. అధికారులు పేదదళితులను గుర్తించడంలో విఫలం అయ్యారన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం అర్హులైన దళితులందరికి దళితబంధు పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులు ఎచ్ మల్లేషం, రవి, సోమయ్య ,ఈశ్వర్, లక్ష్మయ్య, రాములు, రంగస్వామిలతోపాటు పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పసుపుబోర్డు ఏర్పాటుతో రైతులకు మేలు

**జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి**

నెల్లికుదురు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కేంద్ర బిజేపి ప్రభుత్వం అశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా భారతప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతో రైతులకు మేలు జరుగనుందని జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం క్యాబినేట్ ద్వార కృష్ణ నదిజలాల్లో



తెలంగాణ వాట 557 టిఎంసిలు వచ్చే హక్కును,తెలంగాణ ప్రభుత్వం కేవలం 270 టిఎంసీలు ఇస్తేచాలు అని ఒప్పుకున్నప్పటికి తెలంగాణపై మమకారంతో రాష్ట్ర వాటను తగ్గించకుండా తెలంగాణకు హక్కును కలిగించడం ప్రధాని నరేంద్రమోడీకే సాధ్యమైందన్నారు.ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో సమ్మక్క..సారక్క గిరిజన విశ్వ విద్యాలయంనకు రూ.950కోట్లతో ఏర్పాటుకు నిదులు ఇచ్చినందుకు జిల్లా ప్రజల పక్షాన ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో బిజేపి రాష్ట్రపార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి నాయకత్వంలో శాశనసభ్యుల గెలుపుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెల్మాచి నాగయ్యశాస్త్రి,సీనియర్ నాయకులు గార్లపాటి దేవేందర్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## గల గల కదిలిన జనం

**రూ.200లకే**

**కేటీఆర్ సభ విజయవంతం**

పరకాల,ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ వచ్చిన జనం గల గల కదిలి వచ్చారు.సోమవారం పరకాలలో జరిగిన ప్రగతి నివేదన సభకు రూ.200లకే జనం కదిలి రావడం ఇక ౘడ చర్చనీయాంశం మారింది.ప్రతి గ్రామం నుండి నాయకులు జనాలను తరలించడానికి తీవ్ర కృషి చేసినట్లు తెలుస్తోంది.పరకాల నియోజవర్గంలోని పరకాల,నడికుడ,దామెర,ఆత్మకూర్,స ంగెం,గీసుకొండ మండలాల నుండి జనాలను తరలించడంతో బిఆర్ఎస్ నాయకులు సఫలీకృతమయ్యారు.ప్రధానంగా పరకాల పట్టణానికి చెందిన పలు సామాజిక వర్గాల ప్రజలు సభకు తరలి రావడం గమనార్హం.ఎక్కడి నుండి వచ్చిన జన వాహనాలను అక్కడే నిలిపివేసి జనాలను సభ స్థలికి తరలించడం గమనార్హం.

# కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు కట్టుబడి ఉంటుంది

గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారంటీగా అమలు చేస్తుందని, అందుకు పార్టీ అధిష్టానం కట్టుబడి ఉందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసినందున కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఎన్నికల వేళ బిఆర్ఎస్ ప్రభుత్వం చివరి నిమిషంలో ఆదరాబదరాగా ప్రజల్లోకి తెచ్చిన పథకాలు ప్రజలను మోసం చేయడని కేనన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పే విధంగా వారిని సంసిద్ధులను చేయాలని



రమేష్‌నాయక్ కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి యాకుబ్‌పాషా, చంటి స్వామి, సర్పంచ్ పడిగె వసంత, వెంకన్న, యాదగిరి, గంగయ్య, సుదర్శన్, జావేద్ పాల్గొన్నారు.




## మిడిల్ పోల్స్ మంజూరు చేయాలి

గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని గాజులగట్టు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ పడిగె వసంతరమేష్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం మహబూబాబాద్ జిల్లా కలక్టరేట్‌లో వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ గ్రామంగా ఉన్న గాజులగట్టులో విద్యుత్ సమస్య ఇబ్బందికరంగా ఉందని, ఈ విషయమై మొదటి విడత పల్లె ప్రగతి నుండి విద్యుత్ అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో సుమారు 30 మిడిల్ పోల్స్ అవసరం అవుతున్నాయని, ఇవి లేని కారణంగా గాలివాన సంభవించినప్పుడు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లాలంటే రాత్రి వేళ వెళ్లలేని పరిస్థితి ఉందని, ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే మిడిల్ పోల్స్ మంజూరు చేయించాలని సర్పంచ్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు.

## రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు తొలిగింపు

గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి (కోడ్) అమలులోకి వచ్చిన క్రమంలో సదరు నిబంధనలను అమలు చేసే పనిలోకి అధికారులు దిగారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం నుండే గూడూరులో పలు చోట్ల ఉన్న రాజకీయ పార్టీల, నాయకుల ఫ్లెక్సీలను తొలిగించారు. తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, గ్రామపంచాయతి సిబ్బంది రోడ్లపైకి చేరి అటు మహబూబాబాద్, ఇటు నర్సంపేట రోడ్డుకు, బస్టాండ్ సెంటర్‌లో, గూడూరు గ్రామంలోకి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న రాజకీయపార్టీల వారి ఫ్లెక్సీలను తొలిగించి కార్యాలయాలకు తరలించారు. ఇది గమనించిన కొంతమంది తమ ఫ్లెక్సీలను తామే తీసుకొని భద్రపరచుకున్నారు. కాగా ప్రధాన రహదారిపై ఎక్కువగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలే ఉండడంతో వాటిని తొలిగించే క్రమంలో అధికారులు ఆయా పార్టీల స్థానిక నాయకుల నుండి వాగ్వివాదాలు ఎదర్కోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాలలో కూడా ఫ్లెక్సీల తొలిగింపుకు చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

## ప్రైవేటు వాహనాలకు సైరన్లు వాడితే చర్యలు

గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ప్రభుత్వ వాహనాలు మినహా ప్రైవేటు వాహనదారులు తమ వాహనాలకు సైరన్లు ఉపయోగించవద్దని తహసిల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. గూడూరులో ఇటీవల కొన్ని ప్రైవేటు వాహనాలకు కూడా సైరన్లు వాడుతు రోడ్లపై తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది చట్టపరంగా నేరమని అన్నారు. ప్రభుత్వ వాహనాలకే సైరన్లు ఉపయోగించే అవకాశం ఉందని, సైరన్లు వాడుతున్న ప్రైవేటు వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని తహసిల్దార్ కోరారు.

## మంగపేట బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

బిఆర్ఎస్ నాయకుడు కాంగ్రెస్‌లో చేరిక

పార్టీలోకి ఆహ్వానించిన సీతక్క

మంగపేట అక్టోబర్09, ప్రభాతవార్త

మంగపేట మండలంలో బిఆర్ ఎస్ పార్టీకి చెందిన కీలక నాయకుడు మండవ రామక్రిష్ణ సోమవారం సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీతక్క రామక్రిష్ణ ఇంటికి వెళ్ళి పార్టీలోకి రావాలని ఆహ్వానించడంతో ఆయన కుటుంబ సమేతంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సీతక్క పార్టీ కండువా కప్పి పార్టీ ఆహ్వానించారు. సీతక్క చేస్తున్న అభివృద్ధి ఆమె నిజాయితీని చూసి పార్టీలో చేరినట్లు రామక్రిష్ణ తెలిపారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పథకాలపై ప్రజల్లో నమ్మకం ఉందని బిఆర్ఎస్‌పై లేదని ఆయన అన్నారు.

## మేడారంలో డివిజన్ క్రీడోత్సవాలు

-12న నిర్వహించే ఈ క్రీడలకు అన్ని పాఠశాలల విద్యార్థులు హాజరు

-8 క్రీడల్లో 12 అంశాలు ఉంటాయని నమోదు చేసుకోవాలి

-ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడలు ఎంతో ప్రాముఖ్యత

-విద్యార్థుల ప్రగతికి ఈ క్రీడలు దోహదం



మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీలోని గిరిజన విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యత మేడారంలో డివిజన్ స్థాయి క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం గురుకులం సమీపంలో గ్రౌండ్‌లో క్రీడలను నిర్వహిస్తున్నారు. క్రీడల నిర్వహణ కోసం గ్రౌండ్‌ను ట్రాక్టర్‌తో చదును చేస్తున్నారు. 12న నిర్వహించే ఈ క్రీడలకు అన్ని విధాలుగా సన్నద్ధం చేస్తున్నారు. పనులను పరిశీలించుటకు పలు పాఠశాలలకు చెందిన హెడ్మాష్టర్‌లు హాజరయ్యారు. కర్లపల్లి, కొడిశెల, మేడారం, ఇంకా మరొక నాలుగు పాఠశాలలు పీజీ హెచ్‌ఎంలు, పీడీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మేడారం పీజీ హెడ్మాష్టర్ చింత సరోజన అధ్యక్షతన సమావేశం జరిగింది. 14, 17 సంవత్సరాలలోపు విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనాలని చూపించారు. 20 పాఠశాలలకు చెందిన 500ల మంది బాలబాలికలు హాజరు కానున్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనపరిచిన, గెలుపొందిన బాలబాలికలకు రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పీజీ హెచ్‌ఎంలు మడే నాగేశ్వరరావు, పులుసం శ్రీనివాస్, సుతారి రమేష్, పీడీలు మేకల కృష్ణ, తోలెం సమ్మయ్య, గడ్డం లక్ష్మీనారాయణ, చింత సతీష్, ములుగు జిల్లా స్పోర్ట్స్ అధికారి యాలం ఆదినారాయణ హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులవిస్తృత ప్రచారం

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గంటలకుంట, చింతలపాడు గుత్తికోయ గుడాలలో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ సూచనలు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ గ్యారెంటీ పథకాలను, గడప గడపకు తీసుకెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, పొలబాయిన గోపాల్, నేకరకంటి ముతేష్, యాలం వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీపై ఎమ్మెల్యేను నిలదీయండి



ఐనవోలు,ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేసిందని చెప్పుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్ గ్రామాల్లోకి వస్తే నిలదీయాలని బిజెపి పార్టీ హన్మకొండ జిల్లా కార్యదర్శిగుండెకారి కోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొండపర్తి గ్రామంలో గల యూనియన్ బ్యాంకు వద్ద రైతులతో కలిసి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో రైతులందరికీ మాఫీ చేయలేదన్నారు.ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తేఏ విధంగా రుణమాఫీ చేస్తారని ప్రశ్నించారు.ముల్కలగూడెం,కొండపర్తి గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో రైతులకు ఇంకా రుణమాఫీ కాకపోవడంతో వారు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాం న్నారు.పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే మండలాన్ని అభివృద్ధి చేయలేక పోయారని విమర్శించారు.గామాల్లోకి ఎమ్మెల్యే వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కుసుంబ కోటేశ్వర్‌రావు,వరికెల రఘుపతి,గిరుక సంపత్,గిరుక వెంకన్న,ఆకారపు బుచ్చిమల్లు,ఆకారపు చెన్నమల్లు,రవీందర్,కుసుంబ రాజు,గుండెకారి గౌతం,ఆకారపు మల్లేశం,కుసుంబ మల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

-డీడీ దిలీప్‌కుమార్

ఉట్నూర్, ప్రభాతవార్త:

గిరిజన ప్రజల సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటున్నామని డీడీ దిలీప్‌కుమార్ తెలిపారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. బెజ్జూర్ మండల కుకుడా గ్రామానికి చెందిన కె. భారతి తనకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తులు సమర్పించారు. ఈ ప్రజావాణిలో ఏపీఓ కనక భీంరావు, ఏడీఎంహెచ్ఓ కుమ్ర బాలు,ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్ఓ సందీప్, జేడీఎం నాగ భూషణం, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ డీపీఓ ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎన్నికల శంఖారావం ఆదిలాబాద్ నుండే

– భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 4కోట్ల మంది ప్రజ ఆకాంక్షలను ఒమ్ము చేసిన కేసీఆర్ పాలన అంతంకై భారతీయ పార్టీ ఆదిలాబాద్ జన గర్జన సభను నిర్వహిస్తుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన సభ ప్రాంగణాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. నేడు నిర్వహించే సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో రితేష్ రాథోడ్ జోగురవి, ఆదినాథ్, ఆకుల ప్రవీణ్, గొర్ల రాము, సురేందర్, రవి పాల్గొన్నారు.

# ఎగిరేగిరి పడుతున్నోళ్లు తొర్రలోకే

**పురుగుల మందు తాగిన రైతన్నకు పెరుగన్నం పెడుతున్న కేసీఆర్**
**రెచ్చగొట్టే మాటలకు ఆగం కావొద్దు**
**కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం**
**పరకాల సభలో మంత్రి కేటీఆర్**



*పరకాల,ప్రభాతవార్త*

నేడు ఎగిరెగిరి పడుతున్న నక్కలన్నీ మళ్లా తొర్రలకే పోతాయని రాష్ట్ర పురపాలక,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.సోమవారం పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన



ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో, బిజెపిలో సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలని మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. రైతుబంధు ఇచ్చిన ఈ గట్టున ఉంటారా.. రాబందుల్లా పీక్కు తిన్న ఆ గట్టునుంటారా.. తేల్చు కోవాలని మంత్రి కేటీఆర్ ఓటర్లను ఉద్దేశించి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని ఆయన తెలిపారు. కాంగ్రెస్,బిజెపి వాళ్ల ఇచ్చే డబ్బులు తీసుకుని బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని మంత్రి పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్‌ను రెండు సార్లు ఆశీర్వదించి రాష్ట్రాన్ని పాలించే అవకాశం ఇచ్చారన్నారు.మళ్లీ ఎన్నికలు వచ్చాయని ఈ తొమి ్మదేళ్ల ఏం అభివృద్ధి చేశామో మీ కళ్ల ముందు కనబడుతుందన్నారు.కాంగ్రెస్ చెప్పే మాటలు నమి ్మ ఆగం కావద్దని సూచించారు.కాంగ్రెస్ వాళ్లకు కర్నాటక నుండి బిజెపి వాళ్లకు గుజరాత్ నుండి డబ్బులు వస్తున్నాయని,డబ్బులు ఇస్తే తీసుకోవాలని,కానీ ఓటు మాత్రం బిఆర్ఎస్‌కే వేయాలని చెప్పారు. ఆరు దశాబ్దాలుగా మోసం చావగొట్టినోడు మళ్లీ ఏదో చెబితే నమ్మి మోసపోకండి అని పిలుపు నిచ్చారు. దేశ ంలో ఎక్కడ లేని విధంగా నాణ్యమైన విద్యుత్ 24గంటల పాటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని కానీ ఇక్కడ ఉన్న కాంగ్రెస్,బిజెపి నాయకులకు మాత్రం కరెంట్ కనపడటం లేదా అని ప్రశ్నించారు. పరకాల నియోజకవర్గంలో ఏ ఊరికి పోతరో పోండి ఏ టైెంకి పోతరో పోండి వరుసగా నిలబడి కరెంట్ తీగలను పట్టుకుంటే కరెంట్ వస్తుందో రావడం లేదో అర్థం అవుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు.2014కు ముందు రాష్ట్రంలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉండేదని పంటలకు రోజుకు 6గంటల కరెంట్ అని చెప్పి ఏనాడూ సక్రమంగా ఇవ్వలేదని మండి పడ్డారు. కాంగ్రెస్ నాయకులకు అసలు కరెంట్ గురించి మాట్లాడానికి సిగ్గుండాలని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే అమ్మేస్తారు అంటూ వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగు తాయని పేర్కొన్న మంత్రి అందరూ బిఆర్ఎస్‌కే ఓటు వేయాలని సూచించారు.కేసీఆర్‌ను మరోమరు సీఎంని చేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.60ఏళ్ల చేయని అభివృద్ధి 10ఏళ్లలో బిఆర్ఎస్ చేసిందని తెలిపారు.ఒక్క చాన్స్ అని వచ్చిన వాళ్లకు ఓటర్లు గతంలో అవకాశం ఇస్తే ఏం చేశారని నిలదీయ మన్నారు. కాంగ్రెస్, బిజెపి నేతలు ఓట్ల కోసం ఎంతకైనా దిగజారుతారని వాళ్లను నమ్మితే మన కళ్లను మనమే పొడుచుకున్నట్లుని పేర్కొ న్నారు. సమావేశంలో వరంగల్ ఎంపీ పసునూరి దయా



కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్,ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనా చారి,జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, లింగంపల్లి కిషన్‌రావు,మున్సిపల్ చైర్మన్ సోదా అనిత,వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు,ఆయా మండలాల ఎంపీపీలు,జడ్పీటీసీలు,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,న ాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే ఎన్నికల కోడ్ వర్తింపు

- **నవంబరు 3న ఎన్నికల నోటిఫికేషన్**
- **10వరకు నామినేషన్ల స్వీకరణ**
- **13న నామినేషన్ల పరిశీలన**
- **15న ఉపసంహరణకు గడువు**
- **30న ఎన్నికలు.. డిసెంబరు 3న లెక్కింపు**
- **జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున సోమవారం నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఈసందర్భంగా కలెక్టరేట్‌లో మీడియాసెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసినిలతో కలిసి కలెక్టర్ శివ లింగయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ఈరోజునుంచి అను మతులు లేకుండా ఎటువంటి సభలు, సమా వేశాలు నిర్వహించరాదని, నిర్వహించాల్సి



వస్తే తప్పనిసరిగా ముందస్తు లిఖితపూర్వకంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల అనుమతులు పొందాలని తెలిపారు. ఇప్పటి నుంచి కలెక్టరేట్ నందు 24/7 కమ్యునికేషన్ కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ, సోషల్‌మీడియా బృందాలు పనిచేస్తాయని తెలిపారు. ఇప్పటి నుంచి మూడు జనగామ, స్టేన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వీడియో సర్వేలెన్స్ బృందాలు పనిచే స్తాయని అన్నారు. నవంబరు3 వ తేదీనుంచి ఎన్నికల వ్యయ పరిశీలకులు బృందాలు ఏర్పాటు అవుతాయని అన్నారు. జిల్లాలో మొత్తం 7లక్షల 16వేల 320మంది ఓటర్లు ఉన్నారని ఇందుకు గాను 861పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామని, ఇందులో 358787స్త్రీలు, 357514పురుషులు, 19ట్రాన్స్ జెండర్స్, 438సర్వీసు ఓటర్లు, 17మంది ఎన్ఆర్ఐ ఎలక్టోర్స్ ఉన్నారని తెలి పారు. జిల్లాలో ఉప ఎన్నికల అధికారి (డీఈవో)రాము, జనగామకు రెవెన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణ, ఘన్‌పూర్‌కు రెవెన్యూ డివిజనల అధికారి రామ్మూర్తి, పాలకుర్తికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో 80సంవత్సరాలు నిండిన ఓటర్లు 14289మంది పీడబ్ల్యుడి ఓటర్లు 15928మంది ఉన్నారని తెలిపారు. ప్రతీ నియోజకవర్గానికి మహి ళలకు 5, యువతకు ఒకటి, వృద్ధు లకు ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. జిల్లాలో మొత్తం 861పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 407సమస్యాత్మక, 454పోలింగ్ నార్మల్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా సరి హద్దులో చెక్‌పోస్టులు ఫ్లయింగ్ స్క్వాడ్ బృం దాలు పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను ప్రశాం తంగా నిర్వ హించుటకు ముందస్తుగా సమా వేశాలు నిర్వ హించామని, నోడల్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లయిండ్ స్కాడ్స్, సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులపై ఇప్పటికే పలు దఫాలు శిక్షణ, సమావేశాలు నిర్వ హించామని జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య తెలిపారు.

## 50పడకల ఆస్పత్రిని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

*పాలకుర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 50పడకల ఆస్పత్రి నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఆస్ప త్రులను అప్‌గ్రేడ్ చేసి నట్లు ఆయన తెలి పారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

*మహబూబాబాద్, అక్టోబర్09, ప్రభాతవార్త*



గ్రీవెన్స్ సెల్ వచ్చిన ప్రతి ధరఖాస్తును తప్పనిసరిగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలానికి చెందిన ఉప్పలయ్య తనకు నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం శివారులో 927సర్వే నెంబర్‌లో ఉన్న 6గుంటల భూమికి పట్టా ఇప్పించగలరని కోరారు. కేసముద్రం మండలానికి చెందిన బుర్ర ప్రవీణ్‌కు, సర్వే నెంబర్ 350లో 1.28ఎకరాల భూమి ఫారెస్టు ప్రక్కన ఉందని అట్టి భూమికి హద్దులు కేటాయించగలరన్నారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో 220ధరఖాస్తులు రాగా ఆయా శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 58జీవో కింద ఉచిత పట్టాల పంపిణి

*మహబూబాబాద్, అక్టోబర్09, ప్రభాతవార్త*



మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలో జీవో 58ద్వారా పట్టాలు పొందిన 400మంది లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నాడన్నారు. గతంలో ఏ పాలకులు చేయని అభివృద్ధికి సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రజా, రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలి పాడన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కేసిఆర్ వెంటే ఉంటూ మూడవసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ టెక్స్‌టైల్‌పార్కుకు భూమిపూజ చేసిన మంత్రి

*కొడకండ్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో రూ.64కోట్ల నిధులతో ఏర్పాటు కానున్న మినీ టెక్స్‌టైల్‌పార్కుకు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ పాల్గొని భూమిపూజ చేశారు. అదేవిధంగా మండలకేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించిన స్థలంలో భూమిపూజ చేశారు. అనంతరం మండలంలోని పాకాల గ్రామంలో మంత్రి దయాకర్‌రావు చేతులమీదుగా నూతన గ్రామపంచాయతీ భవనంను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వరరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, వ్యవసాయ మార్కెట్, దేవస్థాన కమిటీ డైరెక్టర్లు, పాకాల సర్పంచ్ గాజుల శ్రీలేఖ ప్రవీణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ఆసిఫ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

